Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు


Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి : 14 Vol.No : 14 | సంచిక : 220 Issue No :220 | శుక్రవారం Friday | జనవరి 02, 2026 02 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## మరో మూడు నౌకలపై అమెరికా దాడి

» ముగ్గురు మృతి

వాషింగ్టన్ : వెనిజులా నౌకలపై అమెరికా దాడులు కొనసాగుతున్నాయి. మరో మూడు నౌకలపై దాడి చేసినట్లు అమెరికా సైన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ దాడిలో ముగ్గురు మరణించగా, మరికొందరు తప్పించుకున్నట్లు ప్రకటిం చింది. కొన్ని నెలలుగా అమెరికా కరేబియన్ సముద్రం, తూర్పు పసిఫిక్ జలాల్లో నౌకలపై దాడులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. మూడు నౌకలు నార్కో ట్రాఫికింగ్ మార్గాల్లో వెళుతున్నాయని, దాడికి ముందు నౌకల మధ్య డ్రగ్స్ బదిలీ జరిగిందని పేర్కొంది.అయితే ఈ వాదనను బలపరిచేందుకు తగిన ఆధారాలను సైన్యం అందించలేదు.

- మిగతా 2లో..

## ఫాస్టాగ్‌లపై కేంద్రం శుభవార్త

న్యూఢిల్లీ : జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కార్లు, జీపులు, వ్యాన్‌లకు సంబంధించిన ఫాస్టాగ్‌ల కోసం'నో యువర్ వెహికల్' ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) గురువారం ప్రకటించింది. ఈ కొత్త నిబంధన ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయంతో లక్షలాది మంది వాహనదారులకు పెద్ద ఊరట లభించనుంది. ఫాస్టాగ్ యాక్టివేట్ అయిన తర్వాత కేవైవీ పేరుతో ఎదురవుతున్న ఇబ్బందులు, జాప్యాన్ని నివారించేందుకే ఈ సంస్కరణ తీసుకొచ్చినట్లు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

### వాహనదారులకు భారీ ఊరట

- కార్లు, జీపులు, వ్యాన్ల ఫాస్టాగ్‌లకు కేవైసీ ప్రక్రియను రద్దు చేసిన ఎన్‌హెచ్‌ఏఐ
- ఫిబ్రవరి 1నుంచి అమల్లోకి రానున్న కొత్త నిబంధనలు
- ఫిర్యాదులు వస్తే తప్ప పాత ఫాస్టాగ్‌లకు కూడా కేవైవీ అవసరం లేదన్న సంస్థ
- యాక్టివేషన్‌కు ముందే వాహన్ డేటాబేస్‌తో వివరాల వెరిఫికేషన్
- ఫాస్టాగ్ జారీ చేసే బ్యాంకులకే పూర్తిస్థాయి ధృవీకరణ బాధ్యత

వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు ఉన్నప్పటికీ, కేవైవీ అప్‌డేట్ కాలేదన్న కారణంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని, తాజా నిర్ణయంతో ఆ సమస్యలు తొలగిపోతాయని పేర్కొంది. కొత్త ఫాస్టాగ్‌లకే కాకుండా, ఇప్పటికే జారీ చేసిన ఫాస్టాగ్‌లకు కూడా ఈ మినహాయింపు వర్తిస్తుంది. అయితే, ఫాస్టాగ్ దుర్వినియోగం, తప్పుగా జారీ చేయడం వంటి నిర్దిష్ట ఫిర్యాదులు వచ్చినప్పుడు

2లో






## చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు

### పలుచోట్ల పొగమంచుతో ఇబ్బందులు

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద : ఏపీ, తెలంగాణా రాష్ట్రాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఎన్నడూలేని విధంగా గత నెలరోజుల నుంచి ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగిపోవడంతో ప్రజలు వణికిపోతున్నారు. ప్రస్తుతం.. తెలంగాణ వ్యాప్తంగా సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దట్టమైన పొంగమంచు కురియడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లో నూతన సంవత్సరం రోజు మంచుదుప్పటి పరచుకుంది. దీంతో ఉదయం 9 గంటలు దాటినా సూరీడు దర్శనమివ్వలేదు. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి.

2 – ఇంకా...

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం

### అమరజీవి జలధారలు' కార్యక్రమంతో నీటి సంరక్షణ

- గిరిజన గ్రామాల అభివృద్ధికి 'అడవి తల్లి బాట'
- డిప్యూటి సిఎం కార్యాలయం ప్రకటన విడుదల

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజలకు అమోదయోగ్యమైన సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి సర్కార్ పరిపాలన కొనసాగుతోందని స్పష్టం చేశారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, హరిత కార్యక్రమాలు, తదితర అంశాలతో గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు.

మిగతా 2 లో





## గ్యాస్ బాదుడు..

న్యూఢిల్లీ : ఇటీవల రైల్వే ఛార్జీల పెంపుతో ప్రజల నడ్డి విరిచిన మోడీ ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా వారిపై మరో భారం మోపింది. 19 కేజీల ఎల్‌పిజి వాణిజ్య సిలిండర్ ధరను రూ.111 పెంచినట్లు కేంద్రం గురువారం ప్రకటించింది. ఈ పెంపుతో వాణిజ్య సిలిండర్ ధర ఆరు నెలల గరిష్టానికి చేరింది. పెంచిన రేటుతో కలిపి ప్రస్తుతం ఢిల్లీలో 19 కేజీల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ.1,691కి చేరింది. పెరిగిన ధరలు నేటి నుండి అమల్లోకి రానున్నాయి. ధరల పెంపుతో హెూటల్స్, రెస్టారెంట్లపై అదనపు భారం పడనుంది.

- మిగతా 2లో..

## జనవరి 2 నుంచి 9 వరకు పాసు పుస్తకాల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

జనవరి 2 నుంచి 9 వరకు పాసు పుస్తకాల పంపిణీ జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం వెల్లడించారు. పంపిణీ చేసే కొత్త పాస్ పుస్తకాల మీద క్యూఆర్ కోడ్, రాజముద్ర వస్తాయని మంత్రి తెలిపారు. మొత్తం 21.80 లక్షల పాస్ పుస్తకాల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. గ్రామసభలు నిర్వహించి పాస్ పుస్తకాలను అందజేస్తామని ఆయన తెలిపారు.

- మిగతా 2లో..

## రష్యా చమురు స్థావరాలపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి



కీవ్ : క్రాస్నోడార్, టాటర్‌స్తాన్ ప్రాంతాల్లోని చమురు స్థావరాలపై ఉక్రెయిన్ దాడులకు దిగింది. దక్షిణ క్రాస్నోడార్ ప్రాంతంలోని ఇలస్కీ చమురు శుద్ధి కర్మాగారంపై ఉక్రెయిన్ డ్రోన్‌లు దాడి చేశాయని రష్యా అధికారులు గురువారం తెలిపారు. టాటార్‌స్తాన్‌లోని అల్మెటీవ్స్క నగరంలో చమురు తయారీ కేంద్రాన్ని కూడా డ్రోన్‌లు తాకాయని పేర్కొన్నారు.

- మిగతా 2లో..

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



- నూతన సాంకేతికతను ఉద్యోగులు అలవర్చుకుంటే మెరుగైన ఫలితాలు
- మారుతున్న కాలంతోపాటు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి
- సమాచారశాఖ డైరెక్టర్ విశ్వనాథ్

- మిగతా 2లో..

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : సమయం ఆదాతోపాటు సులభతరంగా పనిచేయడానికి ఆధునిక సాంకేతికతను ఉద్యోగులు ఉపయోగించుకోవడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ తెలిపారు.

## దేశం అందరిదీ..



### కులమతాలకు అతీతంగా ఉండాలి : మోహన్ భగవత్

- సామాజిక సామరస్యంపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు
- దేశం అందరిదని కులమతాలకు అతీతంగా ఉండాలని పిలుపు
- భగవత్ వ్యాఖ్యలను స్వాగతించిన బీజేపీ, శివసేన నేతలు
- డెహ్రాడూన్ ఘటన నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : సామాజిక సామరస్యంపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలకు బీజేపీ గురువారం పూర్తి మద్దతు తెలిపింది. దేశ ప్రజలందరూ కులం, ధనం, భాష అనే భేదాలను పక్కనపెట్టి, విభజన రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని భగవత్ పిలుపునిచ్చారు. దేశం ఏ ఒక్క వర్గానికో చెందినది కాదని, ఇది అందరిదని ఆయన స్పష్టం చేశారు.ఇటీవల డెహ్రాడూన్‌లో త్రిపుర విద్యార్థి ఏంజిల్ చక్మా హత్య, జాత్యహంకార దాడి ఆరోపణల నేపథ్యంలో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్న సమయంలో భగవత్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

2 లో..

# సంపాదకీయం

## అసెంబ్లీ ముందుకు నీటి తగాదాలు



గురువారం 2వ తేదీనుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేవలం నీటి జలాలలపై మళల్ఈ పంచాయితీకి బిఆర్ఎస్ సిద్ధం అవుతోంది. కృష్ణా,గోదావరి జలాల విషయంలో ఎపి ప్రభుత్వం, కేంద్రం అనుసరిస్తున్న తీరును ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా రేవంత్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం అవుతోంది. రేవంత్ సర్కార్ కూడా నదీజలాల వాటా విషయంలో పదేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేసిందని నిలదీసేందుకు వ్యూహాలను సిద్ధం చేసింది. మొత్తంగా మరోమారు అసెంబ్లీ వేదికగా నీటిమంటలు చూడబోతున్నాం. విభజన తరవాత రెండు రాష్ట్రాల్లో కలిసి పురోగించాలని అనుకున్నా..నీటి కయ్యాలతో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ నేతలు మంటలు పెట్టాలని చూస్తున్నారు. నదీ జలాలలను ఉపయోగించడంలో ఉమ్మడి ఎపిలో కాని, విడివడ్డాక కానీ పాలకులకు దూరదృష్టి లేకపోవడంతో రాజకీయాలు ముసురుకుంటున్నారు. వృధా జలాలలను కాపాడుకునే బదులు, ఇరు రాష్ట్రాల్లోనూ పాలకులు రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పోలవరం పదేళ్లయినా పూర్తి కాలేదు. దీనిని ఇంకా సాగతీస్తున్నారు. జగన్ హయాంలో బటన్ నొక్కుడు, ప్యాలెల్లు కట్టడం, ఇసుక, మద్యం మాఫియాలతో గడిపారు. రాజధాని, పోలవరంలను పూర్తిగా విస్మరించారు. ఇప్పుడు చంద్రబాబు కూడా అదే పద్దతిలో పోలవరం ఇతర ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల తదితర ప్రాజెక్టులతో ప్రజల్లో విభేదాలు సృష్టించే ప్రయత్నాల్లో ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలిపోవడం ఒక ఎత్తయితే దానిని నిర్వహించే స్థోమత లేకుండా లక్షల కోట్లు వృధా చేశారు. ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. ఇలా దూరదృష్టి లేని పాలకుల వల్ల నీటి సమస్యలు వస్తున్నాయి.

పోలవరం-నల్లమల లింక్ ప్రాజెక్టు లక్ష్యం గోదావరి జలాలనే కాదు కృష్ణా జలాలను సైతం కొల్లగొట్టడమే అని ఇప్పుడు బిఆర్ఎస్ వాదిస్తోంది. అయితే గతంలో జగన్ సిఎంగా ఉండగా రాయలసీమను రతనాల సీమ చేస్తామని కెసిఆర్ అన్న మాటలను మరచిపోరాదు. ఇప్పుడు ఆ దిశగానే ఏపీ సర్కారు ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నది. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టులో చేసిన ప్రతిపాద నల్లో స్వల్ప మార్పులతో యథాతథంగా కొనసాగించడమే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నదని బిఆర్ఎస్ వాదనగా ఉంది. ఇప్పటికే శ్రీశైలం నుంచి బనకచర్లకు దొడ్డిదారిలో నీటిని తరలించుకుపోతున్న ఏపీ.. అదే శ్రీశైలం బ్యాక్‌వాటర్ ఆధారంగా నిర్మించిన వెలిగొండ ప్రాజెక్ట్‌లోని ఓ భాగమైన నల్లమల సాగర్‌కు పోలవరం నుంచి నీటిని తరలించాలని పవలాన్‌చేసిందన్నది బిఆర్ఎస్ నేతల ఆరోపణగా ఉంది. అంతేకాదు భవిష్యత్తులో బనకచర్ల లింక్‌ను కూడా పూర్తి చేస్తామని చెప్పకనే చెబుతున్నది. ఇందులో భాగంగా 200 టీఎంసీలు తరలించాల నుకున్న ఏపీ.. ఇప్పుడు పీఎన్ లింక్‌లోనూ అంతే మొత్తంలో నీటిని తరలించుకు పోనున్నది. పీఎన్ లింక్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఇప్పటికే టెండర్లను పిలిచింది. లింక్‌లో భాగంగా పోలవరం కుడికాలువ నుంచి మొదటిదశలో ప్రకాశం బరాజ్‌కు, రెండో దశలో ప్రకాశం బరాజ్ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు జలాలను తరలించాల్సి ఉంటుంది. ప్రకాశం బరాజ్ నుంచి జలాలను ఈ రిజర్వాయర్‌కు తరలించే కాలువ నాగార్జునసాగర్ కుడికాలువను దాటుకొని వెళ్లాల్సి ఉంటుంది. నాగార్జునసాగర్ కుడికాలువ దాదాపు 202 కి.మీ పైగా ఉంటుంది. అందులో 80 కి.మీ పాయింట్ వద్ద పీఎన్ లింక్ కెనాల్, సాగర్ కుడికాలువలు కలుస్తాయి. ఏపీ సర్కారు గతంలోనే కుడికాలువను ఆ పాయింట్ నుంచి మరింత విస్తరించి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు అనుసంధానిస్తామని వెల్లడించిందన్నది బిఆర్ఎస్ వర్గాలు చేస్తున్న వాదన. నిజానికి ఇదంతా వృధా జలాల ఉపయోగమే అని ఎపి వాదిస్తోంది. ప్రస్తుతం మాత్రం పీఎన్ లింక్ కెనాల్‌ను సాగర్ కుడికాలువతో కలుపబోమని, అక్విడెక్ట్ ద్వారా జలాలను తరలిస్తామని చెబుతున్నది. పరిమితులకు మించి పోలవరం కుడి కాలువ, పోతిరెడ్డిపాడు కాలువల తదితర నిర్మాణాలు, వివిధ ప్రాజెక్టులతో చేసిన అనుసంధానాల వల్ల ఎపి జలదోపిడీ చేస్తున్నా అధికార కాంగ్రెస్ పట్టించుకోవడం లేదన్నది ఆరోపణ. భవిష్యత్‌లో గోదావరి జలాలనే కాదు సాగర్ నుంచి కృష్ణా జలాలను కూడా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలించే అవకాశమున్నది. ప్రస్తుతం బొల్లాపల్లి రిజర్వాయర్‌ను 173 టీఎంసీలతో చేపడుతున్నా, భవిష్యత్‌లో 400 టీఎంసీలకు పెంచుకునే వెసులుబాటు ఉందని అంటోంది. బొల్లాపల్లితో అనుసంధానిస్తే కృష్ణాకు సంబంధించి అతిపెద్ద రిజర్వాయర్ ఏపీకి అందుబాటులోకి వస్తుంది. ఈ నేపథ్యంలోనే పీఎన్ లింకుతో అనుసంధానించేందుకు ఏపీ లోపాయికారీగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నది. సూటిగా చెప్పాలంటే కృష్ణా జలాలకు సాగర్ నుంచి కూడా గండికొట్టే అవకాశం ఏపీకి దక్కుతుందని బిఆర్ఎస్ వాదనగా ఉంది. ఇదే అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడమే గాకుండా నిలదీయాలన్నది బిఆర్ఎస్ వ్యూహంగా ఉంది. ఇప్పటికే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ ద్వారా ఏపీ ఏటా కేటాయింపులకు మించి కృష్ణా జలాల దోపిడీకి పాల్పడుతున్నది. చెన్నైవాసుల దాహం తీర్చేందుకు మానవతా దృక్పథంతో కృష్ణా బేసిన్‌లోని నాటి కర్నాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఏపీ రాష్ట్రం 5 టీఎంసీల చొప్పన 15 టీఎంసీల నీటిని అందివ్వాలని ఒప్పందం కుదిరింది. ఆ నీటి సరఫరా బాధ్యతను కృష్ణా బేసిన్‌లో దిగువన ఉన్న ఉమ్మడి ఏపీ ప్రభుత్వానికి కట్టబెట్టాయి. మిగుల జలాల నుంచి ఏటా ఒప్పందం మేరకు నీటిని చెన్నైకి ఇవ్వాల్సి ఉంది. అంతవరకు బాగానే ఉన్నా ఆచరణలో మాత్రం పెద్దన్నపాత్ర ముసుగులో చెన్నైకి తీరని ద్రోహాన్ని తలపెట్టడం మొదలుపెట్టింది. ఉమ్మడి పాలకులు కృష్ణా జలాలను జలదోపిడీకి తెరలేపారన్నది వాదన. ఇప్పటివరకు శ్రీశైలం నుంచే కృష్ణాజలాలను కొల్లగొడుతున్న ఏపీ, ప్రస్తుతం సాగర్ నుంచి కూడా కృష్ణా జలాలను మళ్లించేందుకు సిద్ధమైందన్న వాదనతో బిఆర్ఎస్ ముందుకు వస్తోంది. ఈ క్రమంలో అసెంబ్లీలో అటు అధికార, విపక్షాల మధ్య నీటి మంటలు చెలరేగనున్నాయి.

# ఫాస్టాగ్‌లపై కేంద్రం శుభవార్త...

మొదటి పేజీ తరువాయి

మాత్రమే కేవైవీ అవసరమవుతుందని (ఎన్‌హెచ్‌ఏఐ) స్పష్టం చేసింది. ఎలాంటి ఫిర్యాదులు లేని పాత ఫాస్టాగ్‌లకు కేవైవీ తప్పనిసరి కాదు. వినియోగదారులకు ప్రక్రియను సులభతరం చేస్తూనే, వ్యవస్థలో పారదర్శకత, కచ్చితత్వాన్ని పెంచేందుకు (ఎన్‌హెచ్‌ఏఐ) చర్యలు చేపట్టింది. ఇకపై ఫాస్టాగ్ యాక్టివేషన్‌కు ముందే వాహన్ డేటాబేస్ నుంచి వాహన వివరాలను ధృవీకరించుకోవాలని బ్యాంకులకు కఠిన నిబంధనలు విధించింది. ఒకవేళ వాహన్ పోర్టల్‌లో వివరాలు లేకపోతే, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్‌సి) ద్వారా సరిచూసుకున్న తర్వాతే ఫాస్టాగ్‌ను యాక్టివేట్ చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో విక్రయించే ఫాస్టాగ్‌లకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. ఈ మార్పులతో వెరిఫికేషన్ బాధ్యత పూర్తిగా బ్యాంకులపైనే ఉంటుందని, వినియోగదారులకు ఇబ్బందులు లేని ప్రయాణ అనుభవాన్ని అందించడమే లక్ష్యమని (ఎన్‌హెచ్‌ఏఐ) తెలిపింది.



# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం



ఎపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దీని ద్వారా రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా 'అడవి తల్లి బాట' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారులు, మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. వన్యప్రాణి సంరక్షణలో భాగంగా 'హనుమాన్ ప్రాజెక్టు' ద్వారా అడవులు, జంతు సంపద రక్షణకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ముఖ్యంగా ఏనుగుల బెడదను నియంత్రించేందుకు కుంకీలు, ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. మానవ ? వన్యప్రాణి సంఘర్షణకు శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ, ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా తమ పాలన కొనసాగుతోందని తెలిపారు. పరిపాలనా సంస్కరణలతో పాటు సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమతుల్యత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. 2025లో పవన్ కల్యాణ్‌కు కేటాయించిన శాఖలపై తనదైన ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, పవన్ కల్యాణ్ కార్యాచరణతో ఏపీ అన్ని రంగాల్లో మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పుకొచ్చారు. గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలన రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మొదటి పేజీ తరువాయి

స్థానిక పండిట్ నెహ్రూ బస్టేషన్ ప్రాంగణం ఎన్టీఆర్ పరిపాలనా భవనం రెండో అంతస్థులోని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్ లో గురువారం నూతన సంవత్సరం సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంచాలకులు కే. విశ్వనాథన్ ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ మారుతున్న కాలంతోపాటు ఉద్యోగులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలైన కృత్రిమ మేధ (ఏఐ), చాట్ జీపీటీ, గూగుల్ జెమినీ లాంటి వాటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. దీనివల్ల సమయం ఆదాతోపాటు పనిని సులభతరంగా చేయొచ్చన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా గా ఈ శాఖలో చేరి స్వల్పకాలమే అయ్యిందని, గతంలో కంటే ఉద్యోగులు తమ పనితీరులో మెరుగైన ఫలితాలు కనపర్చారని కితాబిచ్చారు. ప్రెస్ రిలీజ్ లకే పరిమితం కాకుండా, కొత్త ప్రచార పద్ధతులను (Campaign Methods) అవలంబించాలని, ఇందుకోసం ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఉద్యోగి కొత్త విషయాలను నేర్చుకుంటూ ముందుకెళ్లడం వల్ల శాఖ మరింత బలోపేతమై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్య సాధనకు చేరువకాగలమన్నారు. శాఖలో సిబ్బంది కొరత ఉన్నా, కొత్త జిల్లాలు ఏర్పడటంతో పని భారం పెరిగినా అందుబాటులో ఉన్న అధికారులు, సిబ్బందితోనే విజయవంతంగా తమ విధులు నిర్వర్తించడం అభినందనీయమని సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు పి. కిరణ్ కుమార్, ఐ. సూర్యచంద్రరావు, సీఐఈ ఓ. మధుసూధన, ఆర్ఐఈ డాక్టర్. టి. నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు పి. రాజశేఖర్, ఏఎస్ వీరభద్రరావు, కే. నారాయణ రెడ్డి, కే. తిరుపాలయ్య, ఎస్వీ మోహన్ రావు, ఏవో పి. సుదర్శనరావు, జేఈవో నాగరాజు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జనవరి 2 నుంచి9 వరకు

# పాసు పుస్తకాల పంపిణీ

వెబ్ ల్యాండ్‌లో ఉన్న వివరాల ప్రకారమే, ఎలాంటి తప్పులు లేకుండా పాస్ పుస్తకాల పంపిణీ జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. అయితే పాస్ పుస్తకాలు ఇచ్చేటప్పుడు రైతుల వద్ద నుంచి తప్పకుండా వేలి ముద్ర తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆ పాసు పుస్తకాల్లో తప్పులు ఉంటే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారులే స్వయంగా రైతుల ఇళ్లకు వచ్చి తప్పులు సరి చేస్తారని మంత్రి వెల్లడించారు. అన్ని జిల్లాల్లో రెవెన్యూ క్లినిక్‌లను విస్తరించి భూ సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వ చర్యల వల్ల ఈ సంవత్సరం భూమి నామ సంవత్సరంగా ఉంటుందని ఆయన అన్నారు. వెల్లడించారు. భూ సమస్యలు పరిష్కారం అవ్వడంతో పాటు తప్పు చేసిన వారిని శిక్షిస్తామని మంత్రి హెచ్చరించారు.



# ఎపిలో రికార్డుస్థాయిలో మద్యం అమ్మకాలు

## రూ.172 కోట్ల విలువ కలిగిన మద్యం విక్రయం

**అమరావతి :** న్యూఇయర్ వేడుకల సందర్భంగా మందుబాబులు అరుదైన రికార్డు సృష్టించారు. డిసెంబర్ 31వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం విక్రయాలు గణనీయంగా పెరిగాయి. ఈ మేరకు ఇందుకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. బుధవారం ఒక్కరోజులో రూ.172 కోట్ల విలువ కలిగిన మద్యం అమ్మకాలు జరిగాయని చెప్పుకొచ్చారు. ఈ విక్రయాల్లో 2,20,719 కేసుల మద్యం, 95,026 కేసుల బీరు విక్రయించినట్లు వివరించారు. గత ఏడాదితో పోలిస్తే రూ.60 కోట్లమేర ఎక్కువగా మద్యం తాగారు లిక్కర్ ప్రియులు. గత సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రూ.112 కోట్ల విలువ కలిగిన మద్యం మాత్రమే విక్రయించారు. 2024 డిసెంబర్ 31లో 1,26,128 మద్యం కేసులు, 68,754 బీర్ కేసులు మాత్రమే అమ్మకమయ్యాయి. ఈ ఏడాది డిసెంబర్ 31న అమ్మకాలు గత సంవత్సరం కంటే గణనీయంగా పెరిగాయని



ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఈ సంవత్సరం మద్యం వినియోగం పెరుగుదల కారణంగా రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో గణనీయమైన ఆదాయం లభించిందని ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. మద్యపాన ప్రియుల వినియోగం, ప్రత్యేకంగా హాలీడే సీజన్, కొత్త సంవత్సర వేడుకలు, పార్టీలు వంటి సందర్భాల్లో పెరుగుతునట్లు అంచనా వేశారు. దీని ప్రకారం రాష్ట్రంలో పబ్‌లు, బార్లు, రెస్టారెంట్లు, మార్కెట్లలో మద్యం వినియోగం సాధారణ కంటే ఎక్కువగా ఉందని తెలిపారు. జనవరి 1వ తేదీన కూడా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గత ఏడాదితో సరిపోల్చినప్పుడు ఈ ఏడాది ప్రారంభంలో కూడా మద్యం, బీరు అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయని అధికారులు వివరించారు. మద్యపాన సరఫరా, మార్కెట్ డిమాండ్, వినియోగదారుల సంఖ్య, వేడుకల సీజన్ వంటి అంశాలు ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా ఉన్నాయని తెలిపారు. ఏపీలో ఈ రకమైన రికార్డు అమ్మకాలు, ఎక్సైజ్ శాఖకు గణనీయమైన ఆదాయం అందించిందని అధికారులు పేర్కొన్నారు. కాగా, మద్యపానంపై నియంత్రణలు, వయస్సు పరిమితులు, లైసెన్సింగ్ వంటి నియమాలను కూడా ఏపీ ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తోందని ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు.

## రష్యా చమురు స్థావరాలపై


# ఉక్రెయిన్ డ్రోన్ దాడి

డ్రోన్ దాడితో మంటలు చెలరేగాయని, అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పారు. అల్మెటీవ్స్క్ నగరంలోని ఇంధన నిల్వ కేంద్రం దెబ్బతిందని, మంటలు చెలరేగాయని స్థానిక గవర్నర్ పేర్కొన్నారు. ఈ నగరం ఉక్రెయిన్‌కి 1,400కి.మీ (869 మైళ్లు) దూరంలో ఉందని అన్నారు. 2025 డిసెంబర్ 25న కూడా రష్యాలోని పలు చమురు నిల్వ స్థావరాలపై దాడి జరిపిన సంగతి తెలిసిందే. రష్యా ఇంధన ఉత్పత్తిని దెబ్బతీసేందుకు ఇటీవలి నెలల్లో ఉక్రెయిన్ ఇంధన మౌలిక సదుపాయాలు లక్ష్యంగా ఉక్రెయిన్ దాడులకు తెగబడుతోందని మాస్కో మేయర్ సెర్గీ తెలిపారు.

# దేశం అందరిదీ..

దేశ సమగ్రతకు సామరస్యమే ప్రధానమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్, భగవత్ సరైన స్ఫూర్తితో మాట్లాడారని కొనియాడారు. సమాజాన్ని ఏకం చేస్తూ, భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా అందరినీ కలుపుకుపోవడమే తమ విధానమని తెలిపారు. బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ స్పందిస్తూ.. భారత్‌లో నివసిస్తూ 'వందేమాతరం' అనే ప్రతి ఒక్కరూ భారతీయులేనని, విశాల దృక్పథంలో హిందువులేనని అన్నారు. మతం ఏదైనా భారత్‌ను తమ మాతృభూమిగా భావించే వారందరూ భారతీయులేనని, భగవత్ వ్యాఖ్యలు అక్షర సత్యమని పేర్కొన్నారు. శివసేన నేత షైనా ఎన్సీ కూడా భగవత్ పిలుపును స్వాగతించారు. గుడి, మంచినీటి వనరులు, శ్మశానవాటికల వంటి బహిరంగ ప్రదేశాల్లో ఎవరిపైనా వివక్ష ఉండకూడదని, అందరికీ సమాన ప్రవేశం ఉండాలని ఆమె గుర్తుచేశారు. నిజమైన సామరస్యం వివక్షను వీడటంతోనే మొదలవుతుందని భగవత్ స్పష్టం చేశారు.





## మరో మూడు నౌకలపై అమెరికా దాడి

మొదటి పడవపై దాడిలో ముగ్గురు వ్యక్తులు మరణించారని, మిగిలిన రెండు నౌకల్లోని వ్యక్తులు దాడికి ముందు నీటిలోకి దూకారని సైన్యం పేర్కొంది. గాలింపు చర్యలు చేపట్టాల్సిందిగా అమెరికా కోస్ట్ గార్డ్‌కు తెలిపినట్లు ఆ ప్రకటనలో తెలిపింది. నౌకలపై దాడికి సంబంధించి సదరన్ కమాండ్ ఒక వీడియోను విడుదల చేసింది. వరుసగా మూడు నౌకలు ప్రయాణిస్తున్న దృశ్యాలు, ఆ వెంటనే అవి పేలిపోయినట్లు కనిపిస్తున్నాయి. తాజా ఘటనతో సెప్టెంబర్ ప్రారంభం నుండి అమెరికా మొత్తం 33 నౌకలను ధ్వంసం చేయగా, సుమారు 110మంది మరణించారు.

## చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు



కోహిర్, సిర్పూర్ ప్రాంతాల్లో నెల రోజులుగా 5 నుంచి 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవు తున్నట్లు అధికారులు తెలిపారు. ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, జనగాం, మెదక్, రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో చలి తీవ్రత బాగా పెరిగిపోయింది. నగర శివారు ప్రాంతాల్లోనూ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. అక్కడి ప్రాంతాల్లో 8 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక.. ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో విపరీతమైన చలి ప్రభావం కనిపిస్తోంది. రాబోయే మూడు రోజుల్లో కోస్తాంధ్ర, యానాం, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ తీర ప్రాంతాల్లోనూ కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని ఐఎండీ అంచనా వేస్తోంది. జనవరి 1 తర్వాత వాతావరణంలో చాలా మార్పులు ఉండే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం కూడా విపరీతంగా చలి తీవ్రత కనిపిస్తోంది. ఉత్తర భారతదేశం నుంచి చల్లటి పవనాలు వీడయడం వల్లనే ఉష్ణోగ్రతలు తగ్గాయని ఐఎండీ పేర్కొంది.

## గ్యాస్ బాదుడు..

అదే సమయంలో 14 కేజీల గృహ వినియోగపు సిలిండర్ ధరలో మాత్రం ఎలాంటి మార్పు లేదు. విమానాల్లో వాడే



ఇంధనం (ఎటిఎఫ్) ధర భారీగా తగ్గింది. ఎటిఎఫ్ ధరలో 7.3శాతం కోత విధించింది. ఢిల్లీలో ఎటిఎఫ్ ధర కిలో లీటరుకు రూ.7,353.75 తగ్గి రూ.92,323.02కి చేరింది.

## అర్ధరాత్రి నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

### కమిషనరేట్ పరిధిలో 1198 మందిపై కేసు

**హైదరాబాద్ :**న్యూఇయర్ వేడుకలు నగరంలో అంబరాన్నాంటాయి. చిన్నా ,పెద్ద అనే తాడాలేకుండా పటాకులు కాల్చి, స్వీట్లు పంచి 2026 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. ఆట, పాటలతో హోరెత్తించారు. ఇళ్లు, కాలనీ అంతాటా సందడి చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా నగరంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. బుధవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు తనిఖీలు చేపట్టారు. కాగా, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1198 మందిపై కేసు నమోదు చేశారు.నిరంతర నిఘా, క్షేత్రస్థాయి సమన్వయంతో అమలు చేసిన భద్రతా చర్యల ఫలితంగా నూతన సవత్సర వేడుకలు సజావుగా సాగాయి.

# అట్టహాసంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు





## ఎమ్మెల్యే రాజగోపాల్ కు శుభాకాంక్షలు తెలిపిన నేతలు అధికారులు ప్రముఖులు

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

నూతన సంవత్సర వేడుకలు పట్టణంలోని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ నివాసంలో అట్టహాసంగా నిర్వహించారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి ఎమ్మెల్యే రాజగోపాల్ నివాసంలో నేతలు కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే రాజగోపాల్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఉదయం నుంచి నియోజకవర్గంలోని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో నేతలు కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి ఎమ్మెల్యే రాజగోపాల్ కు భారీ గజమాలతో, పుష్పగుచ్చాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘువేంద్ర, కమిషనర్ తులసి వెంకటకృష్ణారావు, కౌన్సిల్ సభ్యులు అధికారులు, నందిగామ ఆర్డీవో బాలకృష్ణ, రెవెన్యూ సిబ్బంది, జగ్గయ్యపేట వత్సవాయి పెనుగంచిప్రోలు మండలాల వివిధ శాఖల అధికారులు, నేతలు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే రాజగోపాల్ నివాసనకు తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రముఖం పుణ్యక్షేత్రాలైన వేదాద్రి పెనుగంచిప్రోలు తిరుమలగిరి దేవాలయాల నుంచి వే ద పండితులు అధికారులు ఎమ్మెల్యే రాజగోపాల్ దంపతులను కలిసి స్వామివారి ప్రసాదాలను ఆశీర్వచనాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజలందరికీ ఆయురారోగ్యాలు శాంతి సుఖసంతోషాలను అందించాలని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందని అన్నారు.నియోజకవర్గ సమన్వయకర్త యువనేత శ్రీరామ్ ధనుంజయ (చిన్న బాబు) కలిసి తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందించారు.

# ఆహార భద్రతకు అదనపు భరోసా..

- రేషన్‌కార్డుదారులకు పరిపుష్టి పోషకాల చెక్కి గోధుమపిండి
- ప్రతినెలా రూ. 20కే కిలో గోధుమ పిండి పంపిణీ



- లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఎస్.ఢిల్లీరావు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం రూ.20కే కిలో చెక్కి గోధుమపిండి అందిస్తోందని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఎస్.ఢిల్లీరావు తెలిపారు.విజయవాడ అర్బన్ పరిధిలోని పటమట, ఏపీఐఐసీ కాలనీలోని చౌక ధరల దుకాణంలో కార్డుదారులకు గురువారం చెక్కి గోధుమపిండి పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఎస్.ఢిల్లీరావు.. పౌర సరఫరాల డైరెక్టర్ ఆర్.గోవిందరావు, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.ఢిల్లీరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రివర్యులు ప్రత్యేక సమావేశంలో చేసిన సూచనలు దిశానిర్దేశానికి అనుగుణంగా కొత్త సంవత్సరం ప్రారంభం రోజున సంక్రాంతికి ముందు ఓ మంచి కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. మంచి రాయితీతోనే నాణ్యమైన, పోషకాలతో కూడిన గోధుమ పిండిని అందించడం జరుగుతోందన్నారు. ప్రతినెలా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన 1,850 మెట్రిక్ టన్నుల గోధుమలను తీసుకొని ప్రస్తుతం గోధుమపిండి సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రోలర్ మిల్లింగ్‌తో పోల్చితే స్టోన్ గ్రైండింగ్ వల్ల ఫైబర్ వంటివి తగ్గిపోకుండా ఉంటాయని.. ఈ నేపథ్యంలో మిల్లింగ్ సమయంలో పోషకాలు ఎక్కువగా నష్టపోకుండా ఉండేలా చర్యలు తీసుకొని చిక్కి గోధుమపిండిని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు జిల్లా ప్రధాన కేంద్రాల్లో సరఫరా చేస్తున్నామని.. దశల వారీగా కార్యక్రమాన్ని విస్తృతం చేయనున్నట్లు వెల్లడించారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రేషన్ పంపిణీలో ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పౌర సరఫరాల డైరెక్టర్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత చట్టం, 2013 మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులకు వివిధ సరుకులు పంపిణీ చేస్తున్నామని.. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి ప్రభుత్వం నాణ్యమైన పోషక సహిత గోధుమపిండిని అందించడం జరుగుతోందన్నారు. మిల్లింగ్, ప్యాకింగ్, రవాణా ఇలా ప్రతి దశలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పేదల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యక్రమాలను పట్టాలకెక్కిస్తోందని.. వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఏఎస్‌వో శ్రీనివాసులు నాయుడు, జిల్లా డీలర్ల అసోసియేషన్ కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ శివప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఎరిక్షన్ బాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నాయకులు

పెద్ద దోర్నాల ప్రజాభూమి

మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎలక్షన్ బాబుకు ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెద్దదోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ షేక్ బాబు,మాజీ కన్వీనర్ ఎక్కంటి.మల్లికార్జున రెడ్డి వల్లభనేని కాశయ్య దొడ్డ శేషాద్రి ఈదర మల్లయ్య చంటి మౌలాలి కే. సుబ్బారెడ్డి భాష ఆర్ ఐ వెలిదండ.నాగేశ్వరరావు వీఆర్వో కోటపాట. ఏడుకొండలు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రత్యేక పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## గంగవరపు కోటి వీరాచారి, నాగార్జునచారి గురువులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కళాకారులు

పెద్ద దోర్నాల ప్రజాభూమి



మార్కాపురం జిల్లా,పెద్ద దోర్నాల మండలం, దోర్నాల గ్రామ వాస్తవ్యులు కళాకారుల గురువులు గంగవరపు.కోటివీరాచారి, నాగార్జున చారిలను దోర్నాల కళాకారులు నూతనసంవత్సరం శుభాకాంక్షలు గురువారం తెలియజేశారు.ఈ సందర్భంగా కోటి వీరాచారి నాగార్జులను( హార్మోనిస్ట్) పూలమాలలతో శాలువల తోఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోవాడపల్లి. బాల కాసేయ్య నాయుడు(ఆర్టీసీ డ్రైవర్) దర్శనం. వెంకటేశ్వర్లు( ఎక్స్ ఆర్మీ ) అలుగుల.బ్రహ్మయ్య కాశి రాములు స్వామి చిట్టే. వెంకీ రెడ్డి పొందుగుల. వెంకటనారాయణ రెడ్డి పొందుగుల. రమణారెడ్డి దుగ్గెంపూడి నాగిరెడ్డి షేక్. పకీర్ తదితరులు కళాకారులు పాల్గొన్నారు.



# పులివెందులలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

గత నెలలో జ్వరం వచ్చిందని ఆసుపత్రికి... విషమించిన చిన్నారి పరిస్థితి

ప్రజాభూమి,పులివెందుల




ఒక చిన్నారికి జ్వరం వస్తుండడంతో చిన్నారి తల్లిదండ్రులు పులివెందుల పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. ఆ చిన్నారికి వైద్యులు రెండు రోజులపాటు చికిత్స చేసి తగ్గక పోగా ఎక్కువ అవుతుండడంతో పట్టణం లోని మరొక ప్రవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. అయితే చిన్నారిని పరీక్షించిన వైద్యులు అంతకుముందు వైద్య పరీక్షలు చేసిన డాక్టర్ చిన్నారికి ఎక్కువ డోస్ మందులు వాడినం దుకు ఇలా అయిందని వెంటనే కర్నూలు తీసుక పోవాలని ఆ చిన్నారి తల్లిదండ్రులకు సూచించారు. దీంతో భయభ్రాంతులైన తల్లిదండ్రు లను ఆ చిన్నారిని కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అక్కడ వైద్యులు చిన్నారిని పరీక్షించిన తర్వాత పాప కండిషన్ బాగాలేదని హైదరాబాద్ ఆస్పత్రికి తరలించాలని చెప్పడంతో ఆ తల్లిదం డ్రుల బాధ వర్ణాతీతమైంది. చేసేదేమీ లేక వైద్యులు సూచన మేరకు హైదరాబాద్ లో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు అయితే ఆ పాప ఆరోగ్యం నిలకడగా ఉందని చిన్నారి సమీప బంధువులు తెలిపారు. చికిత్స కు దాదాపు పది లక్షల రూపాయలు వైద్య ఖర్చులకు అయిన ట్లు వారు తెలిపారు. ఇదిలా ఉంటే అధిక డోస్ వేయడం వలన పాపకు ఇలా అయిందని చిన్నారి బంధువులు వైద్యుడిని నిలదీసినట్లు సమాచారం. తాను సక్రమంగానే వైద్యం చేసి అవసరం ఉన్న మేరకు మందులను వేయించానని మరొక ప్రైవేటు ఆసుపత్రి డాక్టర్ ఎందుకు అలా చెప్తాడో తనకు తెలియదని,ఈ విషయంలో తన తప్పు లేదని ఆ డాక్టర్ చెప్పినట్లు సమాచారం. దీంతో కోపోద్రిక్తులైన చిన్నారి బంధువులు వైద్యుడిపై దాడి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతుండడంతో ఈ విషయం తెలుసుకున్న వైద్యులు పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పులివెందులలో గతంలో కూడా ప్రైవేటు ఆసుపత్రులలో డాక్టర్ల నిర్లక్ష్యంతో ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయిన అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరించడం నిర్లక్ష్యానికి సాక్షాలుగా మారాయి. ఇప్పటికైనా ఈ సంఘటనపై విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సుభిక్షం

### అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడు

### మాజీపట్టణ అధ్యక్షుని కలిసిన టిడిపి నాయకులు

ప్రజాభూమి,పులివెందుల



కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుని టిడిపి నాయకులు సారెడ్డి గంగాధర్ రెడ్డి, కులశేఖర్ రెడ్డి, జయన్న, జగన్మోహ న్ రెడ్డిలు గురువారం ఆయన నివాసంలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను దుశ్శాలవాతో సత్కరించి పూల బొకే అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ఈ కొత్త సంవత్స రము నుండి రాష్ట్రానికి అన్ని మంచి రోజులే అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని ముందుకు నడిపిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. అంతకు ముందు గా వారు ఏర్పాటు చేసిన కేకులు కట్ చేసి ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఎలక్ట్రికల్ ఉద్యోగులు తెచ్చిన క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేట పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. జగ్గయ్యపేట నియోజకవర్గం లోని వత్సవాయి ,పెనుగంచిప్రోలు ,జగ్గయ్యపేట మండలాల నుంచి పెద్ద సంఖ్యలో నేతలు కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నేతలు కార్యకర్తలు అభిమానుల హర్షద్వానాల మధ్య తన్నీరు నాగేశ్వరరావు కేకును కట్ చేసి కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ను తన్నీరు నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండలాలకు సంబంధించిన నేతలు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం నివాసంలో అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు

నెట్టెం రఘురామ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రముఖులు నేతలు అధికారులు

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి



కేడీసీసీ బ్యాంకు చైర్మన్, మాజీమంత్రి నెట్టెం రఘురాం నివాసంలో నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. నేతలు కార్యకర్తలు అభిమానులు నియోజకవర్గంలోని పలు గ్రామాలనుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రముఖులు నెట్టెం రఘురాంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నెట్టెం రఘురాం నివాసంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాం సుబ్బారావు, యువనేత నియోజకవర్గ సమన్వయకర్త శ్రీరామ్ చినబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘువేంద్ర, యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ, తదితర నేతలు ప్రముఖులు నెట్టెం రఘు రామ్ ను వారి సతీమణి నెట్టెం స్వర్ణకుమారి లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేడీసీసీ బ్యాంక్ సీఈవో



శ్యామ్ మనోహర్, వివిధ వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు బ్యాంకు మరియు సొసైటీ సభ్యులు నెట్టెం రఘురాంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెట్టెం శివరాం, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## సామినేని ఉదయభాను నివాసంలో అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను నివాసంలో నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. జగ్గయ్యపేట నియోజకవర్గం లోని జగ్గయ్యపేట,వత్సవాయి పెనుగంచిప్రోలు మండలాల నుంచే కాక ఎన్టీఆర్ జిల్లాలోని నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో నేతలు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి సామినేని ఉదయభాను కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను భారీ గజమాలలు దుశ్యాలువలతో సత్కరించారు. సామినేని ఉదయభాను సతీమణి విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భానును పెద్ద సంఖ్యలో మహిళలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సామినేని ఉదయభాను, సామినేని విమల భానులు కలిసి నూతన సంవత్సర భారీ కేకను కట్ చేశారు. ఎన్టీఆర్ జిల్లాలోని పలు నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో నేతలు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి సామినేని శుభాకాంక్షలు తెలిపారు .

ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ 20 26వ సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆయురారోగ్య సంతోషాలు అందించాలని రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రజలందరకు అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ పవన్ కళ్యాణ్ లు ప్రజల ఆకాంక్ష ధ్యేయంగా పాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన నేతలు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం 2, జనవరి 2025

## డైరీ, క్యాలండర్ లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సి.హెచ్ నాగరాణి




**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పశ్చిమ గోదావరి జిల్లా పంచాయితీ అభివృద్ధి అధికారుల సంఘం డైరీ, క్యాలండర్ లను జిల్లా కలెక్టర్ సి.హెచ్ నాగరాణి ఆవిష్కరించారు.పంచాయితీ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షులు, పూలపల్లి పంచాయతీ అభివృద్ధి అధికారి పాల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామ పంచాయితీ అధికారి రామనాథ్ రెడ్డి పంచాయితీ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షులు గా తనతో పాటు , జిల్లా ట్రెజరర్ సుంకర వెంకటేష్,సహాయ కార్యదర్శి జె వి ట్ నాయుడు, సహాయ కార్యదర్శి కే .సునీత, సంయుక్త కార్యదర్శి ఎం ప్రవీణ్ కుమార్, మండల అధికారులు,పంచాయితీ అభివ ృద్ధి అధికారులు పాల్గొన్నారని సంఘ అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు.

## మత్స్య నారాయణడుగాలక్ష్మి నారాయణ స్వామి అలంకరణ



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లు దివ్యనగరంలో వేంచేసియున్న శ్రీఅష్టభుజలక్ష్మీనారాయణస్వామివారి సన్నిధిలో శ్రీధనుర్మాసవ్రతమహోత్సవముల లో భాగంగా పదిహేడవ రోజున ఆలయ అర్చకులు కరి పవన్ స్వామి శ్రీ స్వామివారిని మత్స్య నారాయణడుగా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు. రంగనాధ స్వామి తిరుప్పావై ప్రవచనం చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ మరియు ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, ట్రస్టు బోర్డు సభ్యులు వరదా శేషు కుమార్, మల్లవోలు సురేష్, కాసాని శశి రేఖ, మైగాపుల పద్మజ మరియు ధనుర్మాస కమిటీ సభ్యులు నున్న కోటి, మాజెటి రాంబాబు, మద్దుల లక్ష్మి, మామిడి బాబు ఏర్పాట్లు చేశారు.

## కల్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలి

-ఛైర్మన్ రామచంద్రరావు



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

స్వామి వారి కల్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలి అని ఛైర్మన్ మీసాల రామ చంద్ర రావు (రాము) కోరారు.పాలకొల్లు పట్టణంలో వేంచేసి ఉన్న క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం అభిషేక మండపం నందు శ్రీ స్వామివారి పార్వతీ సమేత స్వామి వారు మరియు శ్రీ లక్ష్మి సమేత జనార్ధనస్వామి వార్లు కళ్యాణ్ మహోత్సవములపై ది 27.3.2026 నుండి 2.4.2026 వరకు జరుగు కార్యక్రమములపై ధర్మకర్తల మండలి మరియు భక్తులుతో చర్చించుటకు గాను కల్యాణోత్సవం పై మొదటి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రాము మాట్లాడారు. కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలరాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వేలేరుపాడు జనసేన నాయకులు

**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు**



బర్రింకలపాడు లోని పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర 2026 వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ యొక్క కార్యక్రమాని కి వేలేరుపాడు జనసేన మండల ప్రధాన కార్యదర్శి మేచినేని, సంజయ్ ఆధ్వర్యంలో జనసేన మండల కమిటీ నాయ కులు కలిసి ఆయనకు పుష్ప గుచ్ఛం ఇచ్చి నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి, బాలరాజు మాట్లాడుతూ, రానున్న సంవత్సరంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత అభివ ృద్ధి దిశగా పనిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అన్వేష్, అల్లి, మహేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మకర్త భవానికి సత్కారం

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**



పాలకొల్లు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము అభిషేక మండపం నందు వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు పెండ్యాల భవాని ధర్మకర్తగా నియమించిన కారణంగా భవాని దంపతులని ఆలయ కార్య నిర్వహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు, ఆలయ ఛైర్మన్ మీ సాల రామచంద్ర రావు శాలువాతో సత్కరించినారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ప్రధాన అర్చకులు అనిల్, కిష్టప్ప, పూర?య్య, వీరబాబు, సోమేశ్వరావు, మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరికి పలువురు శుభాకాంక్షలు

**ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**

నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించు కుని గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కీర్తి చేకూరిని జిల్లా అధికారులు, సిబ్బంది స్వచ్ఛం ద సంస్థలు ప్రతినిధులు, జిల్లా ప్రజలు మర్యా ద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తాను ఇచ్చిన పిలుపు కు స్పందించి నోట్ పుస్తకాలు , విద్యా ర్థులకి ఉపయోగ పడే పుస్తకాలు అందచే యడం పట్ల అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, రాజమహేంద్రవరం మున్సిప ల్ కార్పొరేషన్ కమిషనర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.నూతన సంవత్సర సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు మరింత నిబద్ధతతో, జవాబుదారితనంతో పనిచేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, అవి అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.



ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకతతో పాటు వేగం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా రెవెన్యూ అధికారి, కలెక్టరేట్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా జాయిం ట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్‌ను ఆయన ఛాంబర్‌లో పలువురు అధికారులు, అనధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సర కేక్ కటింగ్ చేసిన ఎంఆర్పిఎస్ కమిటీ సభ్యులు



**ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.**

నూతన సంవత్సర సంబరాలను పురస్కరించుకుని వి.ఆర్.పురం మండల కేంద్రంలోనీ బీసీ కాలనీ ఎంఆర్పిఎస్ మండల కమిటీ సభ్యులు గురువారం వారి కాలనీ వద్ద న్యూ ఇయర్ కేక్ ను కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. 2026 నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు కలిసి కేక్‌కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కమిటీ నాయకులు మాట్లాడుతూ కొత్త ఏడాదిలో మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. దళిత, బహుజన హక్కుల సాధన కోసం, మండల అభివృద్ధి కోసం ఎంఆర్పిఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని వారు పేర్కొన్నారు. మండల ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యక ర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామంలోని చిన్నా, పెద్దా అందరూ కలిసి ఉత్సాహం గా ఈ వేడుకల్లో పాల్గొని నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందరరేగా నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో కూడిన ప్రత్యేక ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**ప్రజాభూమిప్రతినిధి-వి.ఆర్.పురం.**

గడిచిన కాలం ఒక అనుభవం రాబోయే కాలం ఒక అద్భుత అవకాశం. గతాన్ని పాఠంగా మార్చుకుని, భవిష్యత్తును విజయపథంగా తీర్చిదిద్దుకుందాం అని ఈ నూతన సంవత్సరం వారి లక్ష్యాలను చేరువ చేయాలని, నూతన సంవత్సర వేడుకలను గురువారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందరరేగా మండల ప్రజలు పవిత్ర స్నానాలు చేసి, కొత్తబట్టలు ధరించి, వారివారి ఇష్ట దైవాలను పూజించుకొని, కేకులు కటింగ్ చేసి అందరూ ఒకరికి ఒకరు తినిపించుకొని, బంధువులు స్నేహితులకు శుభాకాంక్షలు చెప్పుకొని ఈ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా ప్రతి ఇంటి ముందు మహిళలు తమ వాకిళ్లను శుభ్రం చేసుకుని కళ్ళాపులు చల్లి, 2026 నూతన సంవత్సర రంగురంగుల ముగ్గులను వేసి నూతన సంవత్సరానికి వెల్కమ్ పలికారు.

## పోలవరం కొత్త జిల్లా అయిన సందర్భంగా రిబ్బన్ కట్ చేసిన తాసిల్దార్

**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

పరిపాలన సౌలభ్యంకోసం కొత్తజిల్లా ఏర్పాటు అయిన సందర్భంగా, జిల్లా కలెక్టర్ ఆదేశాలు, ఉన్నత అధికారుల పర్యవేక్షణలో మండలకేంద్రంలోనీ రేఖపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ వై సరస్వతి గురువారం రిబ్బన్ కట్ చేశారు. ఈసందరరేగా తహశీల్దార్ సరస్వతీ మాట్లాడుతూ పాడేరు సూదుర ప్రాంతంలో ఉన్నందున ఉద్యోగులకు ప్రజలకు అనేక ఇబ్బం దులు పడుతున్నారనీ, రహదారి సౌకర్యాలు ఘాటీ రోడ్డు గంటల గంటల ప్రయాణం ప్రయా సతో కూడిన సమస్యలు, వీటన్నింటిని ద ృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఈ నిర యాలు




తీసుకోవడం జరిగేదని తెలిపారు.. తహసీల్దార్ కార్యాలయాలకు ఏదైనా సమస్య కోసం వచ్చే ప్రతీ ఒక్కరి అవసరాలు గుర్తించి తక్షణమే పరిష్కరించే దిశగా అడుగులు పడాలని సూచిం చారు. నేడు కొత్త జిల్లా, అలాగే 2026 లోకి అడుగు పెట్టామని అందరం సుఖ సంతోషాలతో వర్ధిల్లుతూ, ఏజెన్సీ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించాలని ఆమె రెవెన్యూ సిబ్బందికి సూచించారు.

## మాజీ ఎంపీ చింతా అనురాధకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు

**ప్రజాభూమి ప్రతినిధి-అల్లవరం**

మొగల్లమూరులోని చింతా అనురాధ కార్యాలయంలో అట్టహాసంగా జరిగిన నూతన సంవత్సర వేడుకలు గురువారం నూతన సంవత్సరం (2026) సందరరేగా అల్లవరం మండలం మొగల్లమూరులో అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ ని డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్సీపీ అనుబంధ విభాగాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, శ్రేయోభిలాషులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ, జెడ్పీటీసీ లు పందిరి హరి కొనుకు గౌతమి, ఎంపీపీ ఇళ్ల శేషరావు, వైయస్ఆర్సీపీ అధికార ప్రతినిధి సుధా గణపతి నక్క చంద్రశేఖర్, సాధనాల శ్రీను, సత్యం కాపు, అంబిక శ్రీను, ఖాదర్ ,కము జు రమణ సర్పంచ్ లు రాపాక విజయలక్ష్మి, బర్రె సీతారత్నం, జొన్నాడ శ్రీదుర్గా,గుత్తుల చిరం జీవి రాజులపూడి భాస్కర్ రావు, రాజులపూడి మురళి,దాసరి అరుణ డేవిడ్, యేసు బాబు యనమదల పల్లయ్య నాయుడు తదితరులు ఉన్నారు.



# ఏలూరులో దారుణం

**ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు**

ఏలూరులో దారుణం జరిగింది. 8 ఏళ్ల ప్రేమను పెళ్లి పీటల వరకు తీసుకెళ్లిన ఒక జంటపై, పరువు పేరిట యువతి కుటుంబ సభ్యులు చేసిన దాడి ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ముసునూరు మండలం రమణక్కపేట సాక్షిగా జరిగిన ఈ అమానుష ఘటన సంచలనంగా మారింది. మండవల్లి మండలం కానుకొల్లు గ్రామానికి చెందిన కుందుల సాయిదుర్గ, రమణక్కపేట ఉపతపాల కార్యాలయంలో పోస్టు ఉమెన్‌గా పని చేస్తోంది. విద్యావంతురాలైన ఆమె, అదే గ్రామానికి చెందిన పల్లం సాయి చంద్ అనే యువకుడిని గత 8ఏళ్లుగా ప్రేమిస్తోంది. వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం కేవలం ఆకర్షణ మాత్రమే కాదని, 8 ఏళ్ల సుదీర్ఘ కాలం నిరూపించింది. అయితే వీరి వివాహానికి పెద్దలు అంగీకరించకపోవడంతో చివరకు ప్రేమను గెలిపించుకోవాలనే పట్టుదలతో గత మంగళవారం ఏలూరులోని గంగానమ్మ ఆలయంలో వివాహం చేసుకున్నారు. శాపంగా మారిన సంతోషం తమ వివాహం పట్ల ఎంతో సంతోషంగా ఉన్న ఈ జంట, ఆ మధుర స్మృతులను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. పెళ్లి ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేయడమే వారిపై దాడికి తక్షణ కారణమైందని తెలుస్తోంది. తమ మాట కాదని పెళ్లి చేసుకోవడమే కాకుండా, ఆ ఫొటోలను బహిరంగంగా ఉంచడం యువతి బంధువులకు ఆగ్రహాన్ని కలిగించింది. పెళ్లి జరిగిన మరుసటి రోజు బుధవారం సాయి చంద్ రమణక్కపేట పోస్టాఫీసు వద్ద ఉన్న సమయంలో యువతి తల్లి దండ్రులు, బంధువులు ఒక్కసారిగా అతడిపై విరుచుకుపడ్డారు. చుట్టుపక్కల జనం చూస్తుండగానే, అతడిని ఒక స్తంభానికి కట్టేసి కర్రలు, రాళ్లతో కిరాతకంగా దాడి చేశారు. ఈ దాడి ఎంత తీవ్రంగా ఉందంటే, యువకుడు తీవ్ర గాయాలతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. అతని భార్యను బలవంతంగా ఒక కారులో ఎక్కించుకొని అక్కడి నుంచి తీసుకెళ్లిపోయారు. ఈ దారుణ కాండలో కేవలం ఆ జంట మాత్రమే కాకుండా, ఏ సంబంధం లేని మరో ఉద్యోగి కూడా బలి కావాల్సి వచ్చింది. చెక్కపల్లి బ్రాంచ్ పోస్టాఫీసులో పని చేస్తున్న చెన్నకేశ్వరి అనే ఉద్యోగిని, ఈ పెళ్లికి సహకరించారనే నెపంతో యువతి బంధువులు చితకబాదారు. విధి నిర్వహణలో ఉన్న ఒక మహిలా ఉద్యోగినిపై ఇలాంటి దాడి జరగడం పోస్టల్ శాఖ సిబ్బందిలో కూడా భయాందోళనలు రేకెత్తించింది. తీవ్రంగా గాయపడిన సాయిచంద్, చెన్నకేశ్వరిని స్థానికులు నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కేసులో పోలీసుల పాత్రపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. వివాహం జరిగిన వెంటనే తమకు తమ కుటుంబ సభ్యుల నుంచి ప్రాణ హాని ఉందని సాయిచంద్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. అయినప్పటికీ మరుసటి రోజే ఇంత పెద్ద దాడి జరగడం పోలీసుల నిఘా వైఫల్యాన్ని ఎత్తి చూపుతోంది. ఈ దాడికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు చెబుతున్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా జరిగిన నూతన సంవత్సర వేడుకలు

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు
- ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు



ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ

2026 నూతన సంవత్సరంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరి సమిష్టి భాగస్వామ్యంతో కాకినాడ జిల్లా అన్ని రంగాల్లో పురోగమించి దేశ, రాష్ట్ర ప్రగతిలో కీలకపాత్ర పవహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆకాంక్షించారు. కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలు గురువారం ఆనందోత్సాహాలతో, పరస్పర శుభాకాంక్షలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ విపర్తి వేణుగోపాలరావు, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డీఆర్వో జె.వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, కాకినాడ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సమాచార శాఖ నూతన డిడి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు, కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లాకు చెందిన పలు ఉద్యోగ సంఘాల నాయకులు, పలువురు రెవిన్యూ, పోలీస్ ఉన్నతాధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులు, ప్రజలు, ఉపాధి శ్రామికులు, పెద్దఎత్తున జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌కు పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, టవల్స్, ఇతర వస్తువులు, పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్నవరం దేవస్థానం పురోహితులు, వేద పండితులు జిల్లా కలెక్టర్ కు వేద ఆశీర్వచనాలు పలికారు. అనంతరం రాయుడుపాలెం ఉమా మనోవికాస కేంద్రం చిన్నారులు, సామర్లకోట గజపతి నగర్ లోని సిరి మానసిక దివ్యాంగుల పాఠశాల చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి, చిన్నారులతో తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలందరూ నూతన సంవత్సరంలో ఆనంద సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కొత్త ఆలోచనలు, ఆశయాలతో అందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆయన కాంక్షించారు. కాకినాడ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు కనీస వసతులు కల్పించే ఉద్దేశంతో తాను చేసిన విజ్ఞప్తి మేరకు జిల్లాలోని దాతలు, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామికవేత్తలు, అధికారులు, ఉద్యోగ సంఘాలు ప్రజలు ఔదార్యంతో ముందుకు వచ్చి చెక్, డిడి, క్యూఆర్ కోడ్, వస్తు రూపంలో సుమారుగా రూ.30 లక్షలు విరాళాలు అందించారన్నారు. సదాశయంతో చేపట్టిన ఈ సంకల్పానికి తమ వంతు సహాయం అందించిన వారందరికీ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోని అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### దాసరి నాగార్జునను ప్రత్యేకంగా సత్కరించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్..

ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ

కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సమాచార శాఖ విశ్రాంత డీడీ దాసరి నాగార్జునను ప్రత్యేకంగా దుశ్శాలువాతో గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ సమాచార పౌర సంబంధాల శాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన నాగార్జున ఉత్తమ సేవలు అందించారన్నారు. కాకినాడ జిల్లాలో రెండున్నర సంవత్సరాల పాటు జిల్లా అధికార యంత్రాంగాన్ని, మీడియా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ విశేషమైన సేవలు అందించారని ఆయన కొనియాడారు. ఆయన ఉద్యోగ విరమణ అనంతర జీవితం కూడా ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా సమాచారం పౌర సంబంధాల శాఖ అధికారి రామచంద్రరావు, డివిజనల్ పీఆర్ఓ పి.రవి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి. బాబురావు, పిఆర్ఓ ఎస్.అజయ్, ఫోటోగ్రాఫర్ సీహెచ్.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి 1 నుంచి 31 వరకు

## జాతీయ రహదారి భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు

- ఇసుక రవాణాలో అధిక లోడింగ్‌పై పర్యవేక్షణ పెంచాలి
- కలెక్టర్ కీర్తి చేకూరి



ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు–2026ను పురస్కరించుకుని (జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు) రహదారి భద్రతపై ప్రజలు, వాహనదారుల్లో విస్తృత అవగాహన కల్పించేలా క్షేత్ర స్థాయిలో సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో సడక్ సురక్ష అభియాన్ పోస్టర్లు, గోడపత్రికలను కలెక్టర్ కీర్తి చేకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన (సీక్ సి సురక్ష , టెక్నాలజీ సి పరివార్తన్) అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇసుక రవాణా కోసం వినియోగిస్తున్న వాహనాల్లో పరిమితికి మించి లోడింగ్ చేయడం వల్ల ఇసుక రహదారులపై జారి ప్రమాదాలు సంభవిస్తున్నాయని కీర్తి చేకూరి తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఇసుక రవాణా చేసే విధానంలో అధిక లోడింగ్ జరగకుండా క్షుణంగా పర్యవేక్షణ చేయాలని రవాణా శాఖ అధికారులకు ఆదేశించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో పూర్తి నిబద్ధతతో పనిచేసి, హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ తప్పనిసరి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు వంటి అంశాలపై ప్రజలకు, వాహనదారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాలు జనవరి 1 నుంచి 31 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సంపత్ కుమార్ , ఎం. రవి కుమార్, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌లు పివివిడి సాయి కుమార్, ప్రణీత్, ఉమా మహేశ్వర రావు, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

### మాజీ మంత్రి విశ్వరూప్ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకల సందడి



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

రాష్ట్ర మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ ఇంటి వద్ద గురువారం 2026 నూతన సంవత్సర సందడి కనిపించింది. విశ్వరూప్ తో పాటు ఆయన తనయుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలాపురం నియోజకవర్గం కో ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ లను గజమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైకాపా ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున ఇరువురికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు

- మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు శుభాకాంక్షలు వెల్లువ.
- పోటెత్తిన అధికారులు, కూటమి శ్రేణులు.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

2026 నూతన సంవత్సరం పురస్కరించుకుని రామచంద్రపురంలో లలితా నగర్ గ్రౌండ్స్ కోలాహలంగా మారింది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలను కలిసేందుకు భారీ సంఖ్యలో అధికారులు, కూటమి పార్టీ నాయకులు, తరలివచ్చారు. ఉదయం నుంచే లలితా నగర్ గ్రౌండ్స్ జనం పోటెత్తడంతో ఆ ప్రాంగణం జనసంద్రంగా మారింది. మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యంలు అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ శుభాకాంక్షలు స్వీకరించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు, అధికారుల కోసం మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో ప్రేమ పూర్వకమైన భారీ విందు ఏర్పాటు చేశారు. మంత్రి సుభాష్ ఆప్యాయత పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, రామచంద్రపురం ఆర్డిఓ అఖిల, డీఎస్పీ రఘువీర్, అమలాపురం ఆర్డీవో, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు, పెద్ద ఎత్తున మహిళలు, క్లస్టర్,బూత్, వార్డు కమిటీ నాయకులు, గ్రామ కమిటీల అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచులు, డిసీలు, ఉపాధ్యాయ సంఘాలు, స్వఛ్ఛంద సంస్థల ప్రతినిధులు భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మంత్రి కందుల దుర్గేష్‌కు అభినందనల వెల్లువ

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా తరలివచ్చిన ప్రజలు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు

ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు



రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ కు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. గురువారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయం సమీపంలోని గ్రీన్ పార్క్ సిటీ లో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు ప్రజలు, నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి మంత్రి దుర్గేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 నూతన సంవత్సరారంభం సందరరేగా నియోజకవర్గ ప్రజలతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల నుండి అభిమానులు, కార్యకర్తలు తరలిరావడంతో అభినందనల కోలాహలం నెలకొంది. ప్రత్యేకించి జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక మున్సిపల్ అధికారులు మరియు వివిధ శాఖల సిబ్బంది మంత్రిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు మంత్రి దుర్గేష్ ను కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నిడదవోలు అభివృద్ధిలో మంత్రి చేస్తున్న కృషిని వారు కొనియాడారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి వచ్చిన సామాన్య ప్రజలు, మహిళలు మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరితో మంత్రి దుర్గేష్ ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన ఏడాది కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి రూ. 400 కోట్లకు పైగా నిధులతో చేపట్టిన పనులను ప్రస్తావిస్తూ, రానున్న రోజుల్లో నిడదవోలును అన్ని రంగాల్లో మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. పర్యాటక రంగంలో నిడదవోలుకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. 2026 అందరికీ సతాలీతాలు ఇచ్చే సంవత్సరం కావాలని ఆకాంక్షించారు.

రాష్ట్రం సంక్షే మం, అభివ ృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని భగవంతుణి ప్రార్థించారు. కేంద్ర సహకారం, సీఎం, డిప్యూటీ సీఎంల నాయక త్వంలో 2026లో కూటమి ప్రభుత్వం మెరుగైన సేవలందిస్తుందని తెలిపారు. చేసే ప్రతి పనిలో అందరికీ విజయం చేకూరాలని దేవుణి ప్రార్థించారు. 2025 లో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో నూతన అధ్యాయానికి తెరతీసిందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని తద్వారా కోట్లాదిమంది ప్రజలకు లబ్ధి చేకూర్చామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంత ృప్త స్థాయిలో సంక్షేమ పథకాలు అందాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. 2014–19 కాలంలో పూర్తిగా కూదేలైన పర్యాటక రంగాన్ని కూటమి ప్రభుత్వం పట్టాలెక్కించిందన్నారు. ఏపీని పర్యాటకుల ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఈ ఏడాదిలో అద్భుతమైన ప్రగతిని సాధిస్తాం అన్నారు. 2025లో వచ్చిన పర్యాటక పెట్టుబడులను గ్రౌండింగ్ చేయించి ప్రగతిని చూపిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. 2047 నాటికి కేంద్రంలో వికసిత్ భారత్ ను, రాష్ట్రంలో స్వరాంధ్రప్రదేశ్‌ను సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

### అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి జెకెసి చైర్మన్ జమాల్ ఖాన్ చేయూత




ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం

మండలంలోని మండల కేంద్రంలో వాడ బజారులో ఉన్న వేముల పల్లి రామారావు అనే వ్యక్తి ఇల్లు ప్రమాద వశాత్తూ అగ్ని ప్రమాద నికి గురైనది. ఈ ఘటన లో ఇంట్లో ఉన్న సామాగ్రి బట్టలు, విలువైన వస్తువులు తో సహా కాలి బూడిదైనవి. కట్టు బట్టలతో రామారావు కుటుంబం రోడ్డునాపడింది. ఈ విషయాన్ని జే .కే.సి. ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ గ్రామ పెద్దలు ఫోన్ చేసి తెలిపినారు. ఆయన హుటాహుటిన చింతూరు నుండి బయలు దేరి కూనవరం చేరుకొని బాధిత కుటుంబానికి వేములపల్లి రామారావు కుటుంబానికి హార్థిక సాయం 50 కేజీల బియ్యం. రగ్గులు5000.నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో లో గ్రామ పెద్దలు. పోడియం అప్పారావు. యడవల్లి భాస్కర్,చెలికాని ఉమామహేశ్వరరావు, తలగాని నాగరాజు ట్రస్ట్ సభ్యులు షాజహాన్, సాల్మన్ రాజు పాల్గొన్నారు.

### గొల్లపూడి త్రిమూర్తులు పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు రగ్గులు దుప్పట్లు పంపిణీ..



ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణానికి చెందిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గొల్లపూడి త్రిమూర్తులు పుట్టినరోజు సందర్భంగా గురువారం వ ృద్ధులకు దుప్పట్లు,రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందరరేగా త్రిమూర్తులు మాట్లాడుతూ పట్టణంలోని సుమారు 50 మంది వృద్ధులకు దుప్పట్లు రగులు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే సొసైటీ ఆఫీస్ వద్ద ఎప్పటి నుంచో అనారోగ్యంతో బాధపడుతున్న అచ్చిబాబుకు బియ్యం,నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలా చేయడం వల్ల మనసుకు చాలా ఆనందంగా ఉందని,మానవసేవే మాధవ సేవ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్సి చైర్మన్ వాగు రాజేష్,బుగత శ్రీనివాస్, వివేకానంద సేవాసమితి సభ్యులు, డొక్క సీతమ్మ సేవా సమితి సభ్యులు,వాగు బద్రిస్, పసుపులేటి శ్రీను,నానాజీ,రాకేష్,బుజ్జిబాబు, ప్రసాద్,నాలం శ్రీను,శంకర్,సిరి కృష్ణ గోవిందు, పి.రాజు,దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉమ్మిడి వెంకట్రావు స్వగృహంలో నూతన సంవత్సర వేడుక



ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

నూతన సంవత్సరం సందర్భంగా కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు స్వగృహం కు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షల తెలిపిన వారిలో రౌతులపూడి మండల ప్రెసిడెంట్ లౌడ్ శ్రీను, రౌతులపూడి మండల మాజీ అధ్యక్షులు ఊట శ్రీను, ప్రత్తిపాడు మండల అధ్యక్షులు ఊట వీరబాబు, ఏలేశ్వరం మండల యువ మోర్చ నాయకులు గరిక నాగు, ఏలేశ్వరం రూరల్ మండల బీజేపీ ఎస్ సీ సెల్ నాయకులు గొడుగు నల్లబ్బాయి , ఏలేశ్వరం రూరల్ మండల ప్రధాన కార్యదర్శి బందారు సూరిబాబు, ప్రత్తిపాడు మండలం ప్రధాన కార్యదర్శి నానిబిల్లి శ్రీనివాస్, రౌతులపూడి మండల బీజేపీ సీనియర్ నాయకులు మలేటి వెంకట రమణ, యేసుబాబు, దాసరి వీరబాబు, గణేష్, రౌతులపూడి ప్రధాన కార్యదర్శి యనమల రాజా , 4 మండలాల భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల లో ఉన్న నాయకులు మరియు ఏలేశ్వరం నగర బీజేపీ నాయకులు, బీజేపీ యువ మోర్చ నాయకులు, ఈ యొక్క కార్యక్రమంలో అందరూ పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ధన్యవాదములు తెలుపుతూ యు వి ఆర్ గ్రూప్స్ అఫ్ కంపెనీ తరుపున చైర్మన్ అయిన ఉమ్మిడి వెంకట్రావు గారు నూతన సంవత్సర క్యాలెండర్ లు పంపిణీ చేసారు.

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సోర్ ప్రామాణిక పత్రాన్ని అందుకున్న ఎంపీ హరీష్ బాలయోగి

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం




రాష్ట్రపతి భవన్‌లో గురువారం నిర్వహించిన నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ నిర్వహించిన స్కిల్లింగ్ ఫర్ ఏఐ రెడీనెస్ ( ఎస్ ఓ ఏ ఆర్) లెర్నింగ్ మాడ్యూల్స్ ప్రామాణిక పత్రాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి అందుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ, రాబోయే దశాబ్దంలో క ృత్రిమ మేధస్సు( ఏఐ) దేశ జీడీపీ, ఉపాధి అవకాశాలు మరియు మొత్తం ఉత్పాదకతలో కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. విద్యార్థులు సాంకేతికత, జ్ఞానం మరియు నైపుణ్యాలను సమాజ సేవకు వినియోగించి, సవాళ్లకు పరిష్కారాలు కనుగొని, ఇతరులను సాధికారత కలిగించేలా ఉపయోగపడుతుందన్నారు. ఈ నూతన సంవత్సరం తొలి రోజున ఈ కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా ఈ పత్రాన్ని అందుకోవడం సంతోషంగా ఉందని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

# పాఠశాలలను మూసివేస్తే ఉద్యమిస్తాం : ఎస్ టి యు

ప్రజాభూమి ,ఎన్ పి కుంట



ప్రభుత్వం విలీనం పేరుతో పాఠశాలలను మూసివేస్తే ఉద్యమిస్తామని ఎస్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గజ్జల హరి ప్రసాద్ రెడ్డి, గోపాల్ నాయక్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయం, డీఈఓ కార్యాలయాల నందు ఎస్ టి యు క్యాలెండర్, డైరీ, జీవో పుస్తకములను కలెక్టర్ శ్యాంప్రసాద్, డీఈవో కిష్టప్ప ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క పాఠశాల కూడా మూతవేయబోమని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఒకవైపు చెప్తూనే మరోవైపు అధికారులు విలీనం పేరుతో పాఠశాలలను మూసి వేసేందుకు మౌఖిక ఆదేశాలు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులతో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నిర్వహించిన వెబ్ఎక్స్ మీటింగ్ సందర్భంగా తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలను గుర్తించి వాటిని విలీనం చేసేందుకు సమీప పాఠశాలల సమాచారాన్ని సేకరించి పంపాలని మౌఖిక ఆదేశాలు జారీ చేయడం అన్యాయమన్నారు. విద్యార్థుల సంఖ్య 5, 10,30,50 లోపు ఉన్న ఫౌండేషన్,బేసిక్, మోడల్ ప్రైమరీ,ఉన్న పాఠశాలలను గుర్తించి సమాచారాన్ని పంపాలని మౌఖికంగా మండల విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికే 117 జీవో మూలాన సబ్జెక్ట్ టీచర్ల బోధన అంటూ 3,4,5 తరగతులను సమీప ఉన్నత పాఠశాలలో విలీనం చేయడంతో ఏకోపాధ్యాయ పాఠశాలలు ప్రతి మండలంలో వదుల సంఖ్యలో దర్శనమిస్తూ ప్రాథమిక పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకం చేస్తున్నాయని ఇలాంటి సందర్భంలో విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలలను బలోపేతానికి చర్యలు చేపట్టకుండా మూసివేత వైపుకు అడుగులు వేయడం హాస్యాస్పదమన్నారు. పక్క బడులను విలీనం పేరుతో పూర్తిగా మూసివేతకు మౌఖిక ఆదేశాలు ఇవ్వడం తీవ్ర అభ్యంతరనీయమని పేర్కొన్నారు. పాఠశాలలను ప్రయోగశాలలుగా మారుస్తూ పూటకో నిబంధన, రోజుకో ఉత్తర్వు పేరుతో బోధన తప్ప అన్ని బోధనేతర కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉపాధ్యాయుని ఒత్తిడికి గురి చేయడం పరిపాటిగా మారిందని విమర్శించారు. ఇప్పటికైనా ఇలాంటి విలీన ప్రక్రియను ఆపి పాఠశాలల పరిరక్షణార్థం, బోధనేతర పనులను పూర్తిగా రద్దు చేసి ఉపాధ్యాయులను బోధన పరిమితం చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాల మనుగడకు గొడ్డలి పెట్టు లాంటి విలీన ప్రక్రియ ఆపాలని లేనిపక్షంలో సంఘం పక్ష ఉద్యమ కార్యాచరణ ప్రకటించాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులు యాదవ్ రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు , ఆర్థిక కార్యదర్శి జయకృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్లు జవహర్, దొడ్డం రవీంద్ర , సుధాకర్, మాజీ ఆర్థిక కమిటీ సభ్యులు బివిఎన్. ప్రసాద్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ జాఫర్ హుస్సేన్, అదనపు ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, ఆనంద్, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, సంపత్ కుమార్, కార్యదర్శులు ముద్దు కృష్ణ, జబీవుల్లా, షమీవుల్లా, వసీం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరమును ప్రజలు సద్వినియోగం చేసుకోండి.. యువర్స్ ఫౌండేషన్ సభ్యులు

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 4వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత ఐఎల్ కంటి వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు శిల నాగేంద్ర తెలిపారు. పట్టణంలోని స్వాతి క్లినిక్‌లో ఉచిత కంటి శిబిరముల యొక్క కరపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా ఉచిత కంటి వైద్య శిబిర క్యాంపులు నిర్వహించి వందల సంఖ్యలో ఎంతోమందికి కంటికి వెలుగును ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిబిరమును దాతలుగా కీర్తిశేషులు గూండా నారాయణ స్వామి జ్ఞాపకార్థం భార్య గూండా నాగలక్ష్మి కుమారుడు గూండా నాగరాజు, కోడలు గూండా అరుణ వారి కుటుంబ సభ్యులు (సిద్ధి రాజేష్ సిల్క్స్) వ్యవహరిస్తున్నారని తెలిపారు. కంటి పరీక్షలు చేయించుకునేవారు ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ తో పాటు ఫోన్ నెంబర్ తమ వెంట తప్పనిసరిగా తీసుకొని రావాలని తెలిపారు. ఈ శిబిరంలో ఉచిత వైద్య శికిత్సలు, ఉచిత ఆపరేషన్, ఉచిత వసతి, ఉచితంగా అద్దాలు కూడా పంపిణీ చేయబడును తెలిపారు. కంటి శుక్లములు ఉన్నవారికి ఉచితంగా లెన్స్ అమర్చబడునని తెలిపారు. కావున పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా వారు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిర కరపత్రాలను యువర్స్ ఫౌండేషన్ కార్యదర్శి జయరాం, కోశాధికారి వెంకట నాగార్జున, క్యాంపు చైర్మన్ కోటీశ్వరరావు, డాక్టర్ బి వి సుబ్బారావు, పి ఆర్ ఓ రాధాకృష్ణ, పోలా ప్రభాకర్, చాంద్ బాషా, నాగార్జున, సికిందర్, గర్రె రమేష్ బాబు, సత్రశాల మల్లికార్జున, బండి నాగేంద్ర, వై కే శ్రీనివాసులు, కౌన్సిలర్ కేత లోకేష్, ఓవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సూగూరు చెరువు చేరుతున్న కృష్ణా జలాలు -టిడిపి నాయకుల గంగ పూజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చొరవతోఎట్టకేలకు కృష్ణా జలాలు హిందూపురం నియోజకవర్గం. హిందూపురం రూరల్ మండల పరిధిలోని కిరికెర చెరువుకు చేరుకున్న కృష్ణ జలాలు గురువారం సూగూరు చెరువు చేరుకుంటున్నాయి. దీంతో టిడిపి నాయకులు కిరికెర చెరువు వద్ద ఎమ్మెల్యే బాలకృష్ణ చిత్రపటాలను చేత పట్టుకుని గంగ పూజ నిర్వహించారు. హిందూపురం ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే ప్రత్యేక చర్యలు తీసుకొని కృష్ణా జలాలను హిందూపురం నియోజకవర్గానికి తీసుకొచ్చారన్నారు. ఎమ్మెల్యే ఎక్కడ ఉన్నా ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుంటారని మరోసారి రుజువు చేశారని నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం కృష్ణా జలాలు కిరికెర చెరువు నుండి సూగూరు చెరువుకు ప్రవహిస్తున్నాయి. రైతులు పంటలు సాగు చేసుకునేందుకు ప్రస్తుతం విడుదల చేసిన కృష్ణా జలాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మండలం టీడీపీ కన్వీనర్ హెచ్.ఎన్.రాము, మాజీ ఎంపీటీసీలు అంజి, ఆంజనేయులు, ప్రకాష్, రామకృష్ణ, రామగిరి సూరి, మూర్తి, గోపాల్,సుధాకర్ రెడ్డి, ఆచారి, సమర, శివ, ఆది, జయరాం, రైతులు, ప్రజలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిలకం నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు భారీ గజమాలతో చిలకం మధుసూదన్ రెడ్డి సత్కరించిన జనసేన నాయకులు

ప్రజాభూమి, ధర్మవరం





ధర్మవరం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డికి నియోజకవర్గాల ఇన్‌చార్జులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, కార్యనిర్వాహణ కమిటీ సభ్యులు, నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తరలివచ్చారు. అనంతరం పలువురు జనసేన నాయకులు గజమాలతో చిలకం మధుసూదన్ రెడ్డిని సత్కరించారు. కేక్ కట్ చేయించి, మిఠాయిలు పంచుతూ చిలకం మధుసూదన్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, అభివృద్ధితో విరజిల్లాలని చిలకం మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీ బీకే పార్థసారధి కి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆకులేటి వీరనారప్ప

ప్రజాభూమి, ధర్మవరం

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని మడకశిర రోడ్డులో ఎంపీ కార్యాలయంలో నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిందూపురం ఎంపీ బీకే పార్థసారథికి బత్తలపల్లి మండలం బిజెపి సీనియర్ నాయకులు ఆకులేటి వీరనారప్ప నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకులేటి వీరనారప్ప మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాలతో కొత్త ఏడాదిని ప్రారంభించడం ఆనందంగా ఉందని, అందరికీ శుభం కలగాలని ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెట్టెం రామకృష్ణ, వారిమడుగు అమర్నాథ్ రెడ్డి, ముసుగు రామచంద్ర, అశోక్, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.



# బ్యాంకు దోపిడీలో కీలక నిందితుడి అరెస్టు

- రూ.5.50 కోట్ల విలువ చేసే బంగారు ఆభరణాలు, కారు స్వాధీనం
- దర్యాప్తు బృందాన్ని అభినందించిన ఎస్పీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూమకుంట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ చోరీ కేసులో పోలీసులు మరో కీలక నిందితుడిని అరెస్టు చేశారు. ఈ కేసులో రెండవ నిందితుడిగా ఉన్న మహమ్మద్ ఇష్రార్ అరెస్టు చేయడంతో పాటు రూ.5.50 కోట్ల విలువచేసే బంగారు ఆభరణాలు, కారు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఇందుకు సంబంధించిన వివరాలను శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ హిందూపురం డి.ఎస్.పి మహేష్ తో కలిసి మీడియాకు వివరాలను వెల్లడించారు. ఇప్పటికే ఈ కేసులో పలువురు నిందితులను అరెస్టు చేయగా తప్పించుకు తిరుగుతున్న అంతరాష్ట్ర రెండో నిందితుడుగా ఉన్న మహమ్మద్ ఇష్రార్ తాజాగా అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న మొదటి ఇద్దరు నిందితులపై జిల్లాలోనే కాకుండా దేశంలోని పలు రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అనిల్ కుమార్ పన్వార్ సొంత ఊరు మారుతీ కుంజ్, బొండ్సి తాలూక, గుర్గావ్ జిల్లా, హర్యానా రాష్ట్రం ప్రస్తుతం సాన్వర్ గ్రామం బౌంద్ కాలన్ తాలూకా, చక్రి దాద్రి జిల్లా, హర్యానా రాష్ట్రం కాగానిరెండో నిందితుడు మహమ్మద్ ఇష్రార్ ఖాన్ అలియాస్ ఇష్రార్ ఖాన్ అలియాస్ ఇష్రార్ అలియాస్ ఇక్రార్ సలంపూర్ గ్రామము, కరౌలి జిల్లా, రాజస్థాన్ రాష్ట్రానికి చెందినవాడు. వీరి నుండి సుమారు రూ. 5, 50,00,000/- విలువ చేసే 5,500 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.3,52,000/-హోండా సిటీ కారు, రూ.48,000/- విలువ చేసే ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ చెప్పారు. స్వాధీనం చేసుకున్న వాటి మొత్తం విలువ రూ.5,54,00,000/- ఉంటుందన్నారు. గత ఏడాది జూలై నెల హిందూపురం సబ్ డివిజన్ పరిధిలోని హిందూపురం రూరల్ ఇండస్ట్రియల్ ఏరియాలో తూముకుంట స్టేట్ బ్యాంక్ లో జరిగిన దొంగతనంపై ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి మొదటి ముద్దాయి అయిన అనిల్ పన్వర్ ఆగష్టు నెలలో అరెస్ట్ చేసి అతని దగ్గర బ్యాంకు కు చెందిన 2 కిలోల బంగారం, ఒక కారు, దొంగతనం కోసం వాడిన బైక్ ను సీజ్ చేయడం జరిగిందన్నారు. తాజాగానిఅనంతపురం జిల్లా ఐజి షీమోషీ ఆదేశాల మేరకు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని డి.ఎస్.పి.కేవీ మహేష్ పర్యవేక్షణలో హిందూపురం రూరల్ అప్ గ్రేడ్ సిఐ చంద్ర అంజినేయులు, చిలమత్తూరు మునీర్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక పోలీస్ బృందాలు శ్రమించి రెండవ ముద్దాయి అయిన మహమ్మద్ ఇష్రార్ ఖాన్ పిటి వారెంట్ కింద అరెస్ట్ చేసి సరైన సమాచారం తో అతని దగ్గర 3.5 కిలోల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.అరెస్టు అయిన దొంగలు చెడు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో భారతదేశంలోనే అనేక చోట్ల బ్యాంక్ దోపిడీలు చేస్తూ జైలుకు పోయి అక్కడి నుండి విడుదల అయ్యి మళ్ళీ దొంగతనాలు చెస్తూ ఉండేవారని, 2018 సం.లో అనంతపురం జేఎన్టీయూ యూనివర్సిటీ స్టేట్ బ్యాంకు దోపిడి కేసులో ముద్దాయి అనిల్ కుమార్ పన్వార్ చివరిగా తమిళనాడు రాష్ట్రం లోని కోయంబత్తూర్ సబ్ జైల్ లో ఐదేళ్ల జైలు శిక్ష అనుభవించి జూన్ నెలలో బయటకు వచ్చి ఈ కేసులో రెండో నిందితుడిగా ఉన్న మహమ్మద్ ఇష్రార్ ఖాన్ తో కలిసి హిందూపురం తూముకుంట ఇండస్ట్రియల్ ఏరియా స్టేట్ బ్యాంక్ లో చోరీ చేసినట్లు తెలిపారు. నిందితులపై దేశంలోని వివిధ రాష్ట్రాల్లో సుమారు 14 కేసులు ఉన్నట్లు తెలిపారు. కాగానిఇతర రాష్ట్రాల నుంచి, అనుమానాస్పద వ్యక్తులుగా ఎవరైనా కనిపిస్తే అటువంటి వారిని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ప్రజలు తమ ఇళ్లు, షాపుల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇటువంటి సంఘటనల్లో నేరస్థులను గుర్తించడం, అరెస్టు చేయడానికి సులభ తరమవుతుందని ఎస్పీ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకుని సమాజంలో సురక్షిత అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. దర్యాప్తు బృందా న్ని అభినందించిన ఎస్పీ అంతరాష్ట్ర దొంగలను చాకచక్యంగా పట్టుకొన్న హిందూపురం సబ్ డివిజినల్ పోలీస్ అధికారులు, ఉమ్మడి అనంతపురం పోలీస్ సిబ్బందిని ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.



# రహదారి భద్రతా మాస ఉత్సవాలను జయప్రదం చేయాలి: జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి



నేటి నుండి జిల్లావ్యాప్తంగా జరుగుతున్న జాతీయ రహదారి భద్రతా మాస ఉత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో రవాణా శాఖ ఆధ్వర్యం లో రూపొందించిన మాసోత్సవాల ప్రచార సామాగ్రిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూనిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రవాణా శాఖ ఆధ్వర్యంలో 2026, జనవరి 1 నుండి 31 వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ తెలిపారు. ముఖ్యంగా శిక్షణతో పాటు భద్రత సాంకేతికత ద్వారా వాహనదారులలోపరివర్తన అవగాహన పెంపొందించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మన ఆలోచన విధానాన్ని బట్టి మన జీవితం ఉంటుందని మన ఆలోచన విధానాన్ని బట్టి మనం ప్రవర్తించుకోవాలని చెడు ప్రవర్తనలే మన ప్రమాదాలకు ముఖ్య కారణమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇంజనీరింగ్ శాఖలు కూడా బ్లాక్ స్పాట్లను పరిశీలించి లోపాలను గుర్తించి రోడ్డు ప్రమాదాలు లేకుండా సవరించే విధంగా చర్యలు తీసుకోవాలని రోడ్ భద్రత నియమాలపై రవాణా శాఖ మరియు విద్యాశాఖలు సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో విసుతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లో మద్యాన్ని సేవించి వాహనాన్ని నడపరాదని, సెల్ఫోన్ లో మాట్లాడుతూ వాహనాన్ని నడపకూడదని హైవే మీద ఆటో తదితర వాహనాల్లో ప్రయాణికులు అధిక సంఖ్యలో ప్రయాణించడం, రాత్రి వేళల్లో సైకిల్ ట్రాక్టర్ల ల్లో రోడ్లమీద ప్రయాణం ప్రమాదకరమని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. మీకోసం మీ కుటుంబ సంక్షేమం కోసం మెరుగైన మన సమాజం కోసం ప్రభుత్వం సూచించిన విధంగా కచ్చితంగా రహదారి సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా టూ వీలర్ నడిపేవారు హెల్మెట్ ధరించడం క్షేమమని అలాగే చిన్న పిల్లలు లైసెన్స్ లేని వారు వాహనం నడపడం నేరమని తెలిపారు. రహదారి భద్రత మనందరి బాధ్యతగా గుర్తించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రోడ్డు భద్రత పై వీలైనంతగా ప్రజల్లో చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ సూచించారు. అలాగే పోలీస్ రవాణా శాఖలో హెల్మెట్ ధరించని వారిపై అతివేగంతో ప్రయాణించే వాహనదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జనవరి 2026 ను 0 పెట్టాలిటీ నెలగా ఉండేటట్లు చూడాలని అన్ని శాఖలను రోడ్డు వినియోగదారులను వాహనదారులను జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ హార్, ఉప రవాణా కమిషనర్ వీర్రాజు, ఆర్టిఓ సురేష్ నాయుడు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, సునీత మనోహర్ లహరి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు వెల్లువెత్తిన శుభాకాంక్షలు

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి





నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి శుభాకాంక్షలు వెలువెత్తాయి. గురువారం ఉదయం నుంచి సాయంత్రం దాకా ఉరవకొండ పట్టణంలోని మంత్రి కార్యాలయ మరియు కౌకుంట్లలోని మంత్రి స్వగృహంలో ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, నాయకులు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా తనను కలిసిన వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అన్నింటా శుభాలు జరుగుతాయని ఆశిస్తున్నామన్నారు. ప్రజలకు ఆయుష్షు, ఆరోగ్యాలు ఇవ్వాలని కోరుకున్నారు. మంత్రిని కలిసిన వారిలో ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, నాయకులు, టిడిపి జిల్లా కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పై వచ్చిన ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శశికళ

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి



తిరుపతి పిసీబీలో అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ గా పని చేస్తూ పదోన్నతిపై వచ్చిన ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ హోదాలో అనంతపురం రీజినల్ ఆఫీస్‌కి బదిలీపై వచ్చారు. విధుల్లో చేరిన ఇంజనీర్ శశికళకి స్వాగతం పలుకుతూ పూల మొక్క అందించిన పర్యావరణ సామాజిక కార్యకర్త బీవీ రెడ్డి నూతన ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

# భక్తులతో కిటకిటలాడిన లేపాక్షి వీరభద్రాలయం

### చైర్మన్ ముందస్తు ఏర్పాట్లకు హర్షం వ్యక్తం చేసిన భక్తులు

ప్రజాభూమి, లేపాక్షి





శిల్ప, చిత్ర కళలకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయం ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ భక్తులు అధికంగా వస్తారని ఊహించి దుర్గాదేవి, వీరభద్ర స్వామి దర్శనాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఆలయం లోని శిల్పాలు, చిత్రాలను చూచి ఆనందించారు. దుర్గాదేవి, వీరభద్ర స్వామి దర్శనాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసుకున్నారు. చైర్మన్ రమానందన్ చేపట్టిన ముందస్తు ఏర్పాట్లు బాగున్నాయని పర్యాటకులు పలువురు పేర్కొన్నారు. అదేవిధంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు భారీ ఎత్తున చైర్మన్ కరణం రమానందం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పూజా కార్యక్రమాల్లో పలువురు ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమయ్య 7

శుక్రవారం 02 జనవరి 2025


# మదనపల్లి కలెక్టరేట్ నుండి అన్నమయ్య జిల్లా పరిపాలనను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

### జిల్లా కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, జిల్లా సంయుక్త కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా మదనపల్లి కలెక్టరేట్ నుండి అన్నమయ్య జిల్లా పరిపాలనను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రారంభించారు. గురువారం ఉదయం నూతన సంవత్సరం సందర్భంగా మదనపల్లె నూతన కలెక్టరేట్ లోని తన చాంబర్లో ఆసీనులై అన్నమయ్య జిల్లా పరిపాలనను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద పండితులు వేదమంత్రాలతో అన్నమయ్య జిల్లా నూతన కలెక్టరేట్లోకి జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. నినిఅనంతరం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా ఎస్పీ ధీరజ్, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ఆంగ్ల నూతన సంవత్సరం 2026 లో అన్నమయ్య జిల్లా సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు.

## మార్కెట్ యార్డు చైర్మన్ ను సన్మానించిన సిబ్బంది



ప్రజాభూమి,పులివెందుల

నూతన సంవత్సరం 2026 ను పురస్కరించుకొని మార్కెట్ యార్డు చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ను గురువారం మార్కెట్ యార్డు సిబ్బంది ఆయన కార్యాలయంలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనను దుశ్శాలవాతో,పూలహారాలతో సత్కరించి చిత్రపటాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కొత్త సంవత్సరం నుండి మార్కెట్ యార్డ్ లాభాల బాటలో నడిచే విధంగా కృషి చేద్దామన్నారు. కలిసికట్టుగా పనిచేస్తే దేనినైనా సాధించవచ్చు అన్నారు. అంతకుముందుగాసిబ్బంది ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి ఆయన వారికి పంపిణీ చేశారు.

## వైయస్ మనోహర్ రెడ్డిని కలిసిన వైకాపా నాయకులు

### -ఇకనుండి వైకాపా పార్టీకి మంచి రోజులు



ప్రజాభూమి,పులివెందుల

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వైకాపా నాయకులు పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ ,కౌన్సిలర్ కోడి రమణ, రాయుడు, కనక, ప్రసాద్, లు గురువారం మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను దుష్యాల్వాతో,పూలహా రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 సంవత్సరంనుండి వైకాపా పార్టీకి అన్ని మంచి రోజులు అన్నారు. ప్రతి కార్య కర్త నాయకుల ఆశీస్సులు తో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అంతకు ముందుగా వారు ఏర్పాటు చేసిన కేకును ఆయన కట్ చేసి వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వైఎస్సార్సీపీకి షాక్



ప్రజాభూమి ,వేముల

మండలంలోని బెస్తవారిపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు రంగారెడ్డి ఆధ్వర్యంలో వల్లెపు శ్రీనివాసులు,వల్లెపు వెంకటరమణ,పందిపోటు వెంకటేష్,గోగుల ప్రసాదు, గోగుల పద్మావతి, రాగిరి గీత, రాగిరి నాగేంద్ర, వల్లూరు వీరాంజి,వల్లూరు మహేశ్వరి లు వైఎస్ఆర్సిపి నుంచి తెలుగుదేశం



పార్టీలోకి చేరి పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బెస్తవారిపల్లి గ్రామస్తులకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారది రెడ్డి టీడీపీ ఇంచార్జి బి. టెక్ రవి సతీమణి పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి, వేంపల్లి మండల పరిశీలికుడు అజ్జుగుట్ట రఘునాథ రెడ్డి తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానంనినూతన సంవత్సరం మొదటి రోజే పార్టీలోకి చేరికలు రావడం శుభ పరిణామనని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి పేర్కొన్నారు. రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తామని పులివెందుల ప్రాంత అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వం మొదటి నినాదమని అన్నారు .

## భక్తి శ్రద్ధలతో వాసవిమాత ప్రాకారోత్సవం

### అమ్మవారికి విశేష పూజలు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో భక్తీ శ్రద్ధలతో వాసవిమాత ప్రాకారోత్సవాన్ని నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ వెల్లడించారు. గురువారం ధనుర్మాసం సందర్భంగా అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. మూల విరాట్ అమ్మవారిని గజమాలలతో అలంకరించి, ఉత్సవ విగ్రహా అమ్మవారికీ వివిధ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే ఆర్యవైశ్య మహిళలు లలితా సహస్ర నామావలి, అష్టోత్రాలు పఠించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలో 2026 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి కి పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని జయరామిరెడ్డి స్వగృహంలో జయరామిరెడ్డి భారీ కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ప్రారంభించారు. అభిమానుల మధ్య ఒకరినొకరు కేకులు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. జయరామిరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో పులివెందుల సర్పంచ్ ల సంఘం తాలూకా అధ్యక్షులు బొగ్గుల భాస్కర్ రెడ్డి, సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, ఆదిత్యా రెడ్డి, దాసు, హరికుమార్ రెడ్డి, కంతూరి వెంకటేష్, రామాంజనేయులు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో మాజీ ఇంఛార్జీ సర్పంచ్


### - స్వామి వారి దర్శనం



ప్రజాభూమి, వేంపల్లె

శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర స్వామికి వేంపల్లె మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం దేవస్థానంలో అర్చకులు స్వాగతం పలికి శాలువ, గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా రాచినేని శ్రీనివాసులు మాట్లాడుతూ కొత్త ఏడాది ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు రుద్ర భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డికీ ఘన సన్మానం




ప్రజాభూమి, వేంపల్లె

తెలుగుదేశం పార్టీ వేంపల్లి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డిని పులివెందుల టిడిపి కార్యాలయంలో పసుపులేటి బాబు, భీమయ్యలు ఘనంగా సన్మానించారు. ఆ మేరకు రఘునాథ్ రెడ్డిని కలిసి శాలువ కప్పి, పూలకుండీ అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనపై అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, అభివృద్ధి, సంక్షేమమవే దిశగా కూటమి పాలన కొనసాగుతుందని పసుపులేటి బాబు తెలిపారు.

# వైకాపా నుండి టిడిపిలోకి చేరికలు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల నియోజకవర్గం వేముల మండలం బెస్తవారిపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు రంగారెడ్డి ఆధ్వర్యంలో వల్లెపు శ్రీనివాసులు,వల్లెపు వెంకటరమణ,పందిపోటు వెంకటేష్,గోగుల ప్రసాదు,గోగుల పద్మావతి, రాగిరి గీత, రాగిరి నాగేంద్ర, వల్లూరు వీరాంజి,వల్లూరు మహేశ్వరి లు వైఎస్ఆర్సిపి నుంచి తెలుగుదేశం గురువారం పులివెందుల టిడిపి కార్యాలయంలో పార్టీలోకి చేరారు.పార్టీలో చేరిన వారికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారది రెడ్డి, పులివెం దుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి , వేంపల్లి మండల పరిశీలికుడు అజ్జుగుట్ట రఘునాథ రెడ్డి తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనూతన సంవత్సరం మొదటి రోజే పార్టీలోకి చేరికలు రావడం శుభ పరిణామనని , రాబోయే రోజుల్లో ఇంకా వైకాపా నుండి టిడిపికి చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తామని పులివెందుల ప్రాంత అభివృద్ధి తెలుగు దేశం ప్రభుత్వం మొదటి నినాదమని వారన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందన్నారు. బీటెక్ రవి నాయకత్వంలో నడిచేందుకు మేము ఎప్పటికీ ముందు ఉంటామన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు.

## మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్ల పట్టణంలోని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం లోని ప్రజలు,నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై అభిమానం తో వచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.నూతన సంవత్సరం లో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వందల మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రటరీ డాక్టర్ కల్యాణ్ ఆధ్వర్యంలో వైసీపీలో చేరిన దమ్మన పల్లె గ్రామ వాసులు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల పట్టణములో దమ్మన పల్లెకు చెందిన15 మంది వైసిపి స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రెటరీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలుపరిచిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని మరళ కొనసాగించాలంటే వైసిపి నీ బలపరచాలని పార్టీలో చేరడం జరిగింది. వీరందరిని జనవరి ఫస్ట్ రోజు గోవింద రెడ్డి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూతు సమన్వయకర్త కల్లూరి రమణరెడ్డి, జిల్లా అనుబంధ విభాగం నాయకుడు రాళ్ళ పల్లి నరసింహులు, వైసిపి పోరుమామిళ్ల మండలం రైతు సంఘం ఉపాధ్యక్షులు ప్రసాద్, బండి వెంకట సుబ్బయ్య, సుబ్రమణ్యం, సతీష్, ధర్మేంద్ర పాల్గొన్నారు. దమ్మనపల్లె వాస్తవులు, కమలాపురం సుబ్బారాయుడు, కమలాపురం దేవ, కమలాపురం భాస్కర్, కమలాపురం రవి, కమలాపురం శేఖర్, చంటి, బాలసుందరం, దేవ రాజు, ఓబయ్య, రమేష్, బొజ్జ చిన్నప్ప, వినోద్, భాస్కర్, బాలేసూ, కృపావరం తదితులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘనాయకులపై రౌడీషీట్ ను ఎత్తివేయాలి

### ఎస్టీయు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా, విద్యార్థుల హక్కులను కాపాడటమే లక్ష్యంగా పనిచేస్తున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్) నాయకులపై పెట్టిన రౌడీషీట్ ను వెంటనే ఎత్తివేయాలని ఎస్టియు రాష్ట్ర నాయకుడు, పూర్వపు ఏఐఎస్ఎఫ్ నాయకుడు పి.రమణా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం కలసపాడులో రమణారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అనాలోచితంగా బైజూస్ పేరుతో వేలకోట్లను ఒక ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ, ఆందోళన చేసిన విశాఖకు చెందిన ఏఐఎస్ఎఫ్ మరియు ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘనాయకులు అచ్యుతరావు,సాయిబాబు,నాగరాజు,ఎల్లయ్యలపై అప్పటి ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయిస్తే, ప్రస్తుత ప్రభుత్వంలో ఆ కేసులను ఆధారంగా చేసుకుని రౌడీషీట్ పెట్టడం సరికాదన్నారు.ఈ రౌడీషీట్ కారణంగా విద్యార్థులైన వారి భవిష్యత్తు నడి రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో విద్యార్థి సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు చేసే నిరసనలపై ప్రభుత్వాలు ఉక్కు పాదం మోపడం సరికాదన్నారు. ప్రస్తుత ప్రభుత్వమైనా స్పందించి పై విద్యార్థులపై పెట్టిన రౌడీషీటును వెంటనే ఎత్తివేసేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## కొత్త సంవత్సర ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలి

### -: మాజీ ఎమ్మెల్యే విజయ



ప్రమజాభూమి పోరుమామిళ్ల

బడుగు బలహీన వర్గాల పేద ప్రజల ముఖంలో చిరునవ్వులు పూయిం చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏకైక లక్ష్యమని ఆదిశగా అడుగులు వేయించేందుకు తామంతా కృషి చేస్తున్నట్లు బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ,పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని పోరుమామిళ్ల కు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే విజ యమ్మను భారీపూలమాలలతో బుకేలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూకూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు చెప్పిన ట్లుగా అమలుపరుస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథ కాలు అందిచడమే చంద్రబాబులక్ష్య మన్నారు.ఇప్పటికేబద్వేలు, పోరుమామిళ్ల పట్టణాల్లో అభివృద్ధి వేగం గా జరుగుతోందన్నారు.రోడ్ల విస్తరని వీధిలైట్లు, త్రాగునీటి సరఫరా, ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన కృషి అమోఘమన్నారు.మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ, బద్వేలుఇంచార్జి రితీష్ రెడ్డి సహకారంతో ఇంకా అభివృద్ధిచేస్తామన్నారు.పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యే కప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రిచంద్రబాబు, లోకేష్ నాయుడుబద్వేలు నియోజకవర్గ అభివృద్ధి కి సంపూర్ణ సహకారం అందిస్తున్నారు.ప్రతి కుటుంబం లో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యా లతో ఏడాదిపాటుఎలాంటిఆపదలునిచోటుచేసుకోకుండా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు

### - భక్తి శ్రద్ధలతో నూతన సంవత్సరం వేడుకలు





ప్రజాభూమి, వేంపల్లె

పాపాగ్ని నది ఒడ్డున వెలసిన శ్రీవృషభాచలేశ్వర స్వామి దేవస్థానంలో వేంపల్లె మాజీ ఇంఛార్జీ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, వైసిపి రాష్ట్ర యువ నాయకుడు ఆర్.వేణుగోపాల్ ల ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గురువారం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా శ్రీలక్ష్మి వృషభాచలేశ్వర స్వామికి ఆలయ అర్చకుడు హరిప్రవీణ్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారి దర్శనానికి పోటెత్తారు. దర్శనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏటా జనవరి 1న స్వామి వారి దర్శనం కోసం విచ్చేసే భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కొత్త సంవత్సరంలో కొత్త వెలుగులు నింపాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరారు.

# రహదారి భద్రత మాసోత్సవాలు ప్రారంభం



ప్రజాభూమిప్రతినిధి – నగరి

ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం నుంచి ఈ నెల 30 వరకు రహదారి భద్రతా మసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరెడ్డి తెలిపారు. అఖిల భారత స్థాయి రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా రోడ్డు వినియోగదారులు, ఆటో రిలు, తేలికపాటి గూడ్స్ వాహనాలు, భారీ వస్తువుల వాహనాలు, బస్సులు, స్కూల్ బస్సులు, టాక్సీ క్యాబ్‌లు, ట్రేకర్ ట్రైలర్‌లు, ద్విచక్ర వాహనదారులు వంటి అన్ని వర్గాల వాహనాల సంఘాలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అవగాహన ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే వారోత్సవాల ఉద్దేశ్యమన్నారు. నెల పొడవునా ప్రజలకు, పాఠశాల పిల్లలకు, పాఠశాల బస్సుల డ్రైవర్లు, సిబ్బందికి అవగాహన కల్పిస్తామన్నారు.

# పెద్దిరెడ్డిని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన వరదయ్యపాలెం వైసీపీ శ్రేణులు



ప్రజాభూమిప్రతినిధి – వరదయ్యపాలెం

వరదయ్యపాలెం వై ఎస్ ఆర్ సీ పి నాయకులు నూకతోటి రాజేష్ లను కలసి మాజి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఆంగ్ల సంవత్సరంలో రెట్టింపు ఉత్సాహంతో పార్టీ శ్రేణులు పనిచేసి అధికార పన్నీ దీటుగా ఎదుర్కొని వైఎస్ఆర్సిపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ పని చేయాలని మాజీమంత్రి వైఎస్ఆర్సిపి రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వరదయ్యపాలెం మండల పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.కలిసిన వారిలో వరదయ్యపాలెం ఎంపీపీ పద్మ ప్రియ దామోదర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చిన్న, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి, మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం రెడ్డి, ఇతర పార్టీ శ్రేణులు నియోజకవర్గం సమన్వయకర్త నూకతోటి రాజేష్, రాష్ట్ర కార్యదర్శి బీరేంద్రవర్మ, భాను ప్రకాష్ రెడ్డితో కలసి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఆయన నివాసంలో గౌరవపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం,శాలువాలు అందజేసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి సైతం నాయకులను పేరుపేరునా కలిసి ఆప్యాయంగా పలకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడంతో పాటు అందరూ సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు. నివరదయ్యపాలెం మండల దేవాంగ సంఘం అధ్యక్షుడు పృథ్వీరవి సూచన మేరకు.. సంఘం ద్వారా ముద్రించిన దేవాంగ సంక్షేమసంఘం కాలెండర్లను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరింప జేశారు. కార్యక్రమం లో మండల దేవాంగ సంఘం అధ్యక్షుడు పృధ్వీరవి, నియోజకవర్గ వైస్సార్సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు మహేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి కొమిరి మాధవయ్య, అరుదూరు సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, బత్తలవల్లంకు చెందిన సుబ్రమణ్యంయాదవ్, పులివశీల్ల కు చెందిన శివారెడ్డి, చిన్నపాండూరుకు చెందిన వరద, దయాకర్ మరియు పలువురు నాయకులు వున్నారు.

# టిడిపి నాయకుడు బాల సుందరంను మండల క్లస్టర్ ఇంచార్జిలకు శుభాకాంక్షలు వెల్లు

ప్రజాభూమిప్రతినిధి – వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, వరదయ్యపాలెం మండలంలో స్థానిక మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకుడు పి .బాలసుందరం టీడీపీ యువనాయకుడు మండల క్లస్టర్ ఇంచార్జ్ పి. నిర్మల్ ను స్థానిక వరదయ్యపాలెం హరిజనవాడ గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు నూతన సంవత్సర సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బాల సుందరం, నిర్మల్ బాబు గ్రామస్తులకు వారి తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, ఈ సంవత్సరం అందరికీ మంచి జరగాలని ఆరోగ్యంగా ఉండాలని, అలాగే గ్రామస్తులకు ఏ అవసరం వచ్చినా ముందుండి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు కె రమేష్ బాబు, డీలర్ రవి, వెంకటయ్య తో పాటు ప్రముఖులు పాల్గొన్నారు.

# నేదురుమల్లికి వెల్లువెత్తిన శుభాకాంక్షలు

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



నూతన సంవత్సరం పురస్కరించుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాల నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో వాకాడులోని నేదురుమల్లి నివాసానికి చేరుకొని శాలువా, పుష్పగుచ్ఛాలతో రామ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు. అనంతరం అందరికీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు వ్యక్తపరిచి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# ఆలయాల్లో నూతన పూజలుని' చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు

ప్రజాభూమిప్రతినిధి – నగరి





కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాం. అవి నెరవేరాలి.. అంతా శుభం జరగాలి దీవించు స్వామీ... అంటూ భక్త జనం వేడుకున్నారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని గురువారం పట్టణ పరిధిలోని ఆలయాలు కళకళలాడాయి. టీటీడీ ఆధీనంలోని కరియమాణిక్య స్వామి ఆలయంలో వేకువజామున 4 గంటల నుంచే జనం స్వామిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద ప్రత్యేకంగా నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలు, అగరవత్తులు విక్రయించారు. ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటుచేసి భక్తులకు ప్రవేశం కల్పించారు. రాజీవ్ నగర్ కొండపై ఉన్న షిర్డీ సాయి దివ్యదామం భక్తులు అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామిని దర్శించుకున్నారు. నడక మార్గం, వాహన మార్గంలో భక్తులు అధికంగా కనిపించారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సాయినాథుని ప్రత్యేకంగా అలంకరించారు. ధీపపు హారతి, కాగడ హారతి పూజలు వైభవంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచే ప్రధాన ఆలయం, ద్యానమందిరంలతో పాటు పరివార దేవతలైన విఘ్నేశ్వర స్వామి, గాయత్రీ దేవి, దక్షిణామూర్తి, సుబ్రమణ్యస్వామి ఆలయాలు భక్తులతో నిండింది. టీటీడీ ఆధీనంలోని బుగ్గ కాశీవిశ్వేశ్వర ఆలయంలోను భక్తులు అధిక సంఖ్యలో దర్శనమిచ్చారు. దేశమ్మ దేవాలయం, ఓంశక్తి ఆలయం, ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం, ఏకాంబరకుప్పం సుబ్రమణ్యస్వామి ఆలయంలలో భక్తులు అధిక సంఖ్యలో కనిపించారు. నూతన వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన రంగుల రాట్నాలు, లసెడ్‌లు చిన్నారులను ఆనందపరిచాయి.నినివేకువ జామునే ప్రార్ధనలునినిపట్టణ పరిధిలోని సెయింట్ మేరీ చర్చినందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వేకువజామునే క్రకె స్తవసోదరులు హాజరై ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. గుండ్రాజుకుప్పం దళితవాడలో చర్చి ఆఫ్ క్రకెస్ట్ వద్ద వైస్సార్‌సీపీ నాయకుడు గోవర్ధన్ ప్రత్యేక ప్రార్ధలు నిర్వహించి పేదలకు మహిళలకు, చిన్నారులకు దుస్తులు పంపిణీచేశారు. నూతన సంవత్సర కేకులు పంచారు. నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని వేడుకున్నారు.

# చిత్తూరు ఎంపీ కార్యాలయంలో ఘనంగా 2026 నూతన సంవత్సర వేడుకలు

- క్యూ కట్టిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, చిత్తూరు పార్లమెంటు ప్రజలు
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, తెలుగు తమ్ముళ్లు



ప్రజాభూమిప్రతినిధి – చిత్తూరు బీరు

చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు నేతృత్వంలో చిత్తూరు ఎంపీ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ని2026 నూతన సంవత్సరం సందర్భంగా చిత్తూరు పార్లమెంటు పరిధిలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున చిత్తూరు నగరం, లక్ష్మీ నగర్ కాలనీలోని ఎంపీ కార్యాలయానికి క్యూ కట్టారు.తమ అభిమాన నాయకుడు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావును మర్యాదపూర్వకంగా కలిసి న్యూ ఇయర్ విషెస్ తెలియజేశారు. చిత్తూరు ఎంపీ కార్యాలయానికి తరలివచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, సాదరంగా ఆహ్వానించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ప్రతిగా అందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నిచిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.నిముఖ్యంగా.చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, చూడా చైర్పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు,నిమాజీ ఎమ్మెల్యే మనోహర్, కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ పాలకమండలి అధ్యక్షులు మణి నాయుడు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్, టిడిపి చిత్తూరు పార్లమెంటు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి సీనియర్ నేతలు చంద్రప్రకాష్, కాజూరు బాలాజీ, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు రాజేష్, యాదవ సాధికారత సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, కూటమి నాయకులు వెంకటేష్ యాదవ్, రాజశేఖర్ నాయుడు, భాస్కర్ నాయుడు, తిరుమల, అలాగే టిడిపి, బిజెపి,జనసేన,ప్రజా సంఘాల నాయకులు, జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, చిత్తూరు పార్లమెంటు ప్రజలు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును పూల మాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

# విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం

## వెంకటగిరి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ

ప్రజాభూమిప్రతినిధి – వెంకటగిరిటౌన్



తిరుపతి జిల్లావెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గురువారం నియోజకవర్గ ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరంలో నియోజకవర్గంలో గణనీయమైన అభివృద్ధి సాధించామని పేర్కొన్న ఆయన, 2026లో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి వెంకటగిరి నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా విద్వంసానికి గురైందని విమర్శించారు. ఆ విధ్వంసం నుంచి రా(ష్టాన్ని గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏడాదిన్నర సమయం పట్టిందన్నారు. వైసీపీ పాలనలో దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించి, అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకెళ్లడంలో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి వికాస పథంలో నడిపిస్తున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని ఎమ్మెల్యే రామకృష్ణ ప్రశంసించారు. అనేక అవాంతరాలను అధిగమించి రా(ష్టాన్ని డబుల్ డిజిట్ వృద్ధి దిశగా తీసుకెళ్లారని పేర్కొన్నారు. గూగుల్ వంటి అంతర్జాతీయ స్థాయి సంస్థల భారీ పెట్టుబడులను రా(ష్టానికి తీసుకురావడంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కీలక పాత్ర పోషిస్తున్నారని కితాబిచ్చారు. 2026వ నూతన సంవత్సరంలో వెంకటగిరి నియోజకవర్గ ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు నిండాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే, ప్రతి ఒక్కరికీ హ్యాపీ న్యూ ఇయర్ తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో గురువారం ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఆయనను ఘనంగా సత్కరించారు.

# వరదయ్యపాలెం మండల కార్యకర్తలకు గుర్తింపు

## ఎనిమిది మందికి శంకర్ రెడ్డి చేతుల మీదుగా తొలి అడుగు ఉత్తమ అవార్డు

ప్రజాభూమిప్రతినిధి – వరదయ్యపాలెం



సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన సామాజిక సేవల రంగంలో అత్యంత విశిష్ట కృషిని గుర్తించి ఇచ్చే తొలి అడుగు ఉత్తమ అవార్డు షీల్డ్‌లను టిడిపి కార్యకర్తలు 65 మందికి సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జ్ శంకర్ రెడ్డి చేతుల మీదుగా బహుకరించారు. తిరుపతి పట్టణంలోని కె ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో అట్టహాసంగా జరిగిన సామాజిక సేవ రంగంలో కృషి చేసినటువంటి టిడిపి శ్రేణులకు షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం కు చెందిన ఎనిమిది మంది టీడీపీ కార్యకర్తలకు శంకర్ రెడ్డి చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఏడు మండలాల్లో 65 మందికి తొలి అడుగు ఉత్తమ అవార్డులు నా చేతుల మీదుగా షీల్డ్‌ను అందించడం చాలా సంతోషంగా ఉందని వచ్చే పర్యాయం ఏడు మండలాల్లో చేరి తోలి అడుగు ఉత్తమ అవార్డులు సుమారు 1000 మందికి ఇచ్చే విధంగా గ్రామాల్లో సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారునితదుపరి వరదయ్యపాలెం క్లస్టర్ ఇంచార్జి నిర్మల్మాట్లాడుతూ మండలంలో ఉత్త కార్యకర్తగా ఎనిమిది మందికి అవార్డు అందుకోవడం నాకు ఎంతో సంతోషగా ఉంది తదుపరి తొలిఅడుగు అవార్డు కార్యక్రమంలో మండలానికి టీడీపీ ఆశయాసాధన ను ప్రజలవద్దకు తీసుకొని వెళ్లడంలో ఇంకో ముందడుగు వేసి మరిన్ని అవార్డులను ఛేజిచుకుంటామని ఆయా న అన్నారు. ఆ విధంగా టిడిపి కార్యకర్తలు ముందుకు వెళ్లాలని అలాగే ప్రజలతో మమేకమై ప్రభుత్వ పరంగా వారి అందవలసిన ప్రభుత్వ పథకాలు చేరే విధంగా చూడాల్సిన బాధ్యత కూడా పార్టీ శ్రేణులకు ఎంతైనా అవసరం ఉందని అప్పుడే టిడిపి పార్టీకి ప్రజలు అండదండలు ఉంటా యని ఇది ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలంటు తెలిపారు. కార్యక్రమం నిమండలం నాయకులు నిర్మల్ నాగరాజు బత్తులవల్లం మాజీ సర్పంచ్ రఘు, మండల ప్రధాన నాయకులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి, ఎంపీ,రాజేష్ ను కలిసిన కేవీ భాస్కర్ నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు



మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ గురుమూర్తి, సత్యవేడు వైకాపా సమన్వయకర్త నూకతోటి రాజేష్‌ను వైయస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కె.వి. భాస్కర్ నాయుడు మర్యాదపూర్వ కంగా కలిశారు. బుధవారం తిరుపతి కి చేరుకుని ఈ సందర్భంగా ముందస్తు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు ఆయనతో పాటు తనయుడు ఏకే బేడు సర్పంచ్ కేవీ కిరణ్ కుమార్ పాల్గొనారు

# దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ తిలక్ బాబు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు

ప్రజాభూమిప్రతినిధి – వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్య పాలెం మండలంలో నూతన సంవత్సరం సందర్భంగా రా(ష్టా దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబుకు స్థానిక నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. తిరుపతి జిల్లా వరద య్యపాలెం మండలం వైసీపీ యువ నాయకులు చేదులు పాకం సురేష్ యాదవ్ గజేంద్ర రాచకండ్రిగ రమేష్ కలిసి ఆయనకు శాలువలతో సన్మానించి కేక్ కట్ చేయించారు. కార్యక్రమం సురేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి మండలం లో పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు ప్రతి నాయకులకు అండగా ఉండి సమిష్టిగా పని చేయిపించాలని కోరారు. ఈనికార్యక్రమం లో కంబాకం సర్పంచ్ దీపా నరేంద్ర తొండూరు కుప్పయ్య తొండూరు దినేష్ మండలం లోని యువ నాయకులు రాచకండ్రిగ రమేష్, సూర్య, గజేంద్ర ,ముని, ఆర్యన్, జశ్వంత్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# కేవీబీపురం ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు జనసేన థామస్



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

నికేవీబీపురం మండల జనసేన అధ్యక్షులు వి థామస్ జనసైనికులు నరేష్,సతీష్, విజయకుమార్, రాజేష్ జయ్, కిరణ్ ఆధ్వర్యంలో ఉమ్మడి తిరుపతి మరియు చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పి హరి ప్రసాద్,సత్యవేడు ఇంచార్జ్ లావణ్య కుమార్, కేవీబీపురం టీడీపీ అధ్యక్షులు రామంజులు నాయుడు టీడీపీ తిరుపతి రైతు విభాగ అధ్యక్షులు గోపినాద్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర ఉప అధ్యక్షులు కోలా ఆనంద టీడీపీ తిరుపతి అధికార ప్రతినిధి సురేష్ రెడ్డి,వగత్తూరు బూత్ ఇంచార్జ వెంకటేష్,ఎస్ యాన్ కండ్రిగా మాజీ సర్పంచ్ వెంకటేష్ జనసేన పార్టీ మండల అధ్యక్షులు థామస్ శాలువతో,సత్కరించి పూల బొకేలు అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసి సంతోషం గా జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు. గడిచిన 2025 సంవత్సరంలో కూటమి ప్రభుత్వ పాలన మరిచిపోలేని విజయాలను అందించింది. ఎన్నో మైలురాళ్లను చేరుకుంది. అనేక సంక్షేమ కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు 2025 ఏడాది నాంది పలికింది. ఏ రంగంలో చూసినా. 2025 కేవలం ఒక గడిచిన సంవత్సరం కాదు. నాటి విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్ ను వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపు. ఎన్నో సంక్షోభాలను, సమస్యలను, సవాళ్లను అధిగమించి గొప్ప పురోగతి సాధించిన సంవత్సరంగా 2025 గుర్తుండిపోతుంది. ఇదే స్ఫూర్తితో ఇంగ్లీషు క్యాలెండర్ ప్రకారం ప్రారంభమయ్యే 2026 నూతన సంవత్సరం అందరి జీవితాలలో కొత్త కాంతులు నింపాలని మనసారా కోరుకుంటున్నాను.

# శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులు సర్వం సిద్ధం

- జనవరి 15 న లాటరీ విధానంలో లబ్దిదారులను ఎంపి
- ప్లాట్లు కేటాయించబడిన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఫీజు పూర్తి మినహాయింపు
- అర్హులైన వ్యవసాయదారులకు, ప్లాటుదారులకు ప్లాట్లు కేటాయింపులు జరుగుతాయి - తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి
- అధునాతనమైన వసతులతో మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం -జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్




ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి

గురువారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు తిరుపతి జిల్లా కలెక్టర్ డా యస్ వెంకటేశ్వర్,ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ ఎన్. మోర్య,తుడా అధికారులు, ఇతర సంబందిత అధికారులతో తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి కలసి శెట్టిపల్లి గ్రామ కమిటీలు, వ్యవసాయదారులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ శెట్టిపల్లి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంతో శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులకు సర్వం సిద్ధం చేసామని,అర్హులైన అందరి వ్యవసాయదారులకు,ప్లాటు దారులకు రెండు సెంట్లు తక్కువ లేకుండా ప్లాట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 15 న లాటరీ పద్దతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై రిజిస్ట్రేషన్ ఫీజుల సమస్యకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా కాబినెట్ లో చర్చించి పూర్తి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసే విధంగా అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. అర్హులైన లబ్దిదారులకు అందించే రిజిస్ట్రేషన్ పత్రాలు పక్కాగా హద్దులతో సహా ముద్రించి ఇచ్చే విధంగా తుడా,రెవిన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యస్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఒక రోజున పండుగ వాతవరణంలో పట్టాలను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మోడల్ టౌన్ షిప్ కు సంబంధించి తుడా ద్వారా 65 ఎకరాలు కేటాయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా శెట్టిపల్లి లో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణంతో పాటు వాణిజ్య భవనాలు, అంతర్గత రోడ్లు, డ్రైనేజ్, త్రాగు నీరు, విద్యుత్ , మరియు దేవాలయం, పార్కులు, శ్మశానవాటిక వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ సమావేశంలో తిరుపతి రెవెన్యు అధికారి రాంమోహన్,తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి,తుడా భూ సేకరణ అధికారి సుజన,తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు,అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, సూర్యనారాయణమ్మ, వాసుదేవనాయుడు ఎస్.ఈ కృష్ణా రెడ్డి,తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్,బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, తుడా సర్వేయర్ దేవానంద్, గ్రామ సర్వేయర్లు, ఎఈకమ్ సంస్థ ప్రతినిధులు, డి టి రామచంద్ర వి ఆర్ ఓ ప్రసాద్,సర్వేయర్ రమేష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరులో 'స్వచ్ఛ రథం' ప్రత్యేక డ్రై వేస్ట్ సేకరణ కార్యక్రమం



ప్రజాభూమిప్రతినిధి - తిరుచానూరు

తిరుచానూరు గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛతకు మరింత ఊపునిస్తూ 'స్వచ్ఛ రథం' ద్వారా డ్రై వేస్ట్ (ఎండిన చెత్త) సేకరణ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్, కాగితం, గాజు, లోహ వ్యర్థాలు, ఈ- వేస్ట్ వంటి డ్రై వేస్ట్ ను ఇంటింటికీ తిరిగి సేకరించనున్నారు. గ్రామంలో డ్రై వేస్ట్ ను వేరు చేసి సురక్షితంగా నిల్వ చేయాలని, స్వచ్ఛ రథం వచ్చిన సమయంలో ప్రజలు చెత్తను అప్పగించాలని గ్రామపంచాయతీ సూచించింది. ఈ చర్యతో పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామం పరిశుభ్రంగా మారుతుందని అధికారులు తెలిపారు. స్వచ్ఛ రథం షెడ్యూల్ వివరాలునితిరుచానూరు-1 సచివాలయం పరిధినిజనవరి 3 నుంచి 5, 2026 వరకు ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు శంకర్ నాయుడు కాలనీ, వైష్ణవి నగర్, వసుంధర నగర్, నందనవనం లేఅవుట్, పాత బస్ స్టాండ్ ప్రాంతం, రంగనాథం స్ట్రీట్ తదితర ప్రాంతాలు యోగిమల్లవరం సచివాలయం పరిధినిజనవరి 6 నుంచి 9, 2026 వరకు ఉదయం 8.00 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు రేణిగుంట రోడ్, ఎస్వీపీ కాలనీ, వినాయక నగర్, కే.వి.నగర్, ముత్తు నగర్, యోగిమల్లవరం స్ట్రీట్ తదితర ప్రాంతాలు చైతన్యపురం సచివాలయం పరిధినిజనవరి 10, 2026నిచైతన్యపురం, వినాయకపురం, పీజీ గార్డెన్నిలక్ష్మీ నగర్ కాలనీ సచివాలయం పరిధినిజనవరి 11, 2026నిలక్ష్మీ నగర్ కాలనీ, అంబేద్కర్ నగర్, రాజీవ్ నగర్ కాలనీని దామినేడు సచివాలయం పరిధి జనవరి 12, 2026నిదామినేడు గ్రామం, నక్కల కాలనీ, ఇందిరమ్మ ఇళ్లు (పాత కొత్త) గ్రామంలోని ప్రతి కుటుంబం ఈ కార్యక్రమానికి సహకరించి డ్రై వేస్ట్ ను వేరు చేసి అందించాలని, స్వచ్ఛతే లక్ష్యంగా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదామని గ్రామపంచాయతీ అధికారులు పిలుపునిచ్చారు.

# సిద్ధేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్న పెద్దిరెడ్డి, చెవిరెడ్డి కుటుంబ సభ్యులు



ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డితో కలిసి తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి వారిని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి దర్శించుకు న్నారు. తిరుపతి నుంచి భారీ కాన్వాయ్ తో తలకోనకు పెద్దిరెడ్డి, చెవిరెడ్డి వర్గీయులు చేరుకున్నారు. ప్రతి సంవత్సరం కొత్త సంవత్సరం తొలిరోజున తలకోనకు పెద్దిరెడ్డి, చెవిరెడ్డి కుటుంబీకులు కలసి వెళ్లడం ఆనవాయితీ అందులో భాగంగానే 2026 నూతన సంవత్సరం ను పురస్కరించుకుని తలకోనకు పెద్దిరెడ్డి, చెవిరెడ్డి కుటుబీకులు చేరుకున్నారు. భాకరాపేట, ఎర్రావారిపాళెం, నెరబైలు ప్రాంతాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం తలకోన శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయం వద్ద ఆలయ అర్చకులు, ఈవో పూర్ణకుంభ స్వాగతం పలికారు. శ్రీ సిద్ధేశ్వర స్వామిని దర్శించుకుని పెద్దిరెడ్డి, చెవిరెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేసుకున్నారు. దర్శనానంతరం ఆలయంలో పండితులు, ఆలయ ఈవో వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందించారు. తదుపరి వారు స్థానిక పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఆత్మీయ విందుకు హాజరై అల్పాహారం స్వీకరించారు.



# అత్యధిక సంఖ్యలో పునరావృత సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్ ఎస్.డి.పి.దాతలను సత్కరించిన స్విమ్స్ డైరెక్టర్



ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి

శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ విభాగం నందు అత్యధిక సంఖ్యలో పునరావృత సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్ దాతలను సత్కరించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేశారు. గురువారం స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్. వి. కుమార్ కార్యాలయంలో అత్యధిక సంఖ్యలో పునరావృత సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్ దాతలను సత్కరించారు. ఈ సందర్భంగా సత్కరించిన దాతలు టి. ధనంజయ, పి. ఆర్. కృష్ణవర్ధన్ బాబు, పి. కె. రాజేష్ బాబు, పూజారి రవి, ఎ ప్రదీప్ ఈ కార్యక్రమాన్ని ఇమ్యునోహెమటాలజీ, రక్త మార్పిడి విభాగం విభాగాధిపతి డాక్టర్ కె. వి. శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అధ్యాపకులు మరియు సిబ్బందితో కలిసి క్రమం తప్పకుండా ప్లేట్‌లెట్ దానం ద్వారా ప్రాణాలను కాపాడటంలో దాతలు చూపిన అద్భుతమైన నిబద్ధతకు డైరెక్టర్ వారిని అభినందించారు. ఈ ప్రాణాలను రక్షించే దానికి ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వడానికి ముందుకు రావాలని స్వచ్ఛంద దాతలను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సిపాయి ను కలిసి నూతన శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ వెంకటాద్రి



ప్రజా భూమి ప్రతినిధి - వెంకటగిరి టౌన్

తిరుపతి జిల్లా ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ వెంకటాద్రి పుత్తా రామసుబ్బారెడ్డి ఐ ధనంజయ యాదవ్ చంద్రయ్య సెలవాలు సన్మానించి గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినారు. 2026వ సంవత్సరం రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని సిపాయి తెలియజేశారు.

# ఎక్కం సేవ ఆలయలంలో లోకేష్ దాసాజీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నిరంజన్ రెడ్డి



ప్రజాభూమిప్రతినిధి - వరదయ్యపాలెం

నితిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తులవల్లం పంచాయతీలో ఉన్న ఎక్కం సేవ ఆలయం లోకేష్ దాసాజీ ను వరదయ్యపాలెం మండలం బత్తులవల్లం టీడీపీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా నిరంజన్ రెడ్డి లోకేష్ దాసాజీ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా లోకేష్ దాసాజీ కి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి, సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. 2026 ఈ నూతన సంవత్సరం మీకు అన్నివిధాలా బాగుండాలి అని, ఆయురారోగ్యాలతో ఉన్నలని అన్నారు. అలాగే బీజేపీ నాయకులు నాగేశ్వరావు మరియు గ్రామస్తులు లోకేష్ దాసాజీ కి కు శాలవాలు కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా వైసీపీ మహిళా విభాగ జనరల్ సెక్రటరీ కవిత వేణుకు ఘనంగా జన్మదిన వేడుకలు



ప్రజాభూమిప్రతినిధి - వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలో వైస్సార్సీపీ తిరుపతి జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి వరదయ్యపాలెం మండలానికి చెందిన మాజీ సర్పంచ్ కవిత వేణుకు జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకుడు కుప్పయ్య మాట్లాడుతూ కవితమ్మ పార్టీని బలోపేతం చేయడంలో తనవంతు కృషితో మండల పార్టీ లో తనదైన శైలితో దూసుకుపోవడం ఆమెకు సాటి లేరు అని ఈ జన్మదిన లాంటి మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని కోరారు. వరదయ్యపాలెం వైసీపీ మండల కార్యదర్శినితుమ్మ దినేష్ మాట్లాడుతూ ముందుగా కవితమ్మ కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు తదుపరి మాట్లాడుతూ మండల మహిళ నాయకురాలుగా కవితమ్మ మండల ప్రజలకు వైస్సార్సీపీ పార్టీకి ఎనలేని చేవలందిస్తూ నమ్మికున్న వారికి తోడుగా నిలిచి కార్యకర్తల మధ్య ఉండటం అందరిని కలుపుకుపోయే తత్వం కవితమ్మ కే సాధ్యం అని అయన అన్నారు. కవితమ్మ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆ దేవుళ్లను కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కే నడశయ్య పి కుప్పయ్య కాటయ్య టి దాసయ్య తుమ్మ దినేష్ తొండూర్ వరదయ్యపాలెం మండలము కార్యదర్శి నికే ఉమాపతి కే మధు కే సాయి ఆకాష్ కె సురేందర్ కే నాగరాజ్ టి మహేష్ ఏ రంజిత్ చందు భాను కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెవిరెడ్డి ఇంట నేతల సందడి

- ఆత్మీయనేతకు శుభాకాంక్షలు వెల్లు
- పుష్పగుచ్చాలు, శాలువలతో ఘన సత్కారం
- కొత్త సంవత్సరం కలసి రావాలని ఆకాంక్ష



ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి

చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఇంటి వద్ద పార్టీ నేతలు, కార్యకర్తల సందడి నెలకొంది. తమ ఆత్మీయనేతకు శుభాకాంక్షలు తెలపడానికి ఆరు మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. పుష్పగుచ్చాలు, శాలువలతో పాటు గజమాలల తో ఘనంగా సత్కరించారు.. కొత్త సంవత్సరం కలసి రావాలని, అక్రమ కేసుల నుంచి బయటపడాలని పార్టీ నాయకులు కోరుకున్నారు.. చెవిరెడ్డి కుటుంబానికి తాము అండగా నిలబడతామని భరోసా కల్పించారు. నూతన సంవత్సరంను పురస్కరించుకుని గురువారం తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆత్మీయపలుకరింపుతో సాదరంగా స్వాగతం పలికారు. కొత్త సంవత్సరం తనను కలిసేందుకు వచ్చిన వారందరి జీవితాల్లో కొత్త మలుపులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# డక్కిలి మండలంలో కోడిపందెం రాయుళ్లు ఆరెస్ట్

ప్రజాభూమి ప్రతినిధి డక్కిలి

డక్కిలి మండలం నరసనాయుడుపల్లి గ్రామ శివారులోని ఫారెస్ట్ లో కోడి పందెలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు వెంకటగిరి ఎస్సై ఆధ్వర్యంలో డక్కిలి స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రామచంద్రయ్య, కానిస్టేబుల్ రవితేజ,జహీర్,కలిసి రైడ్ నిర్వహించగా ఐదుగురు వ్యక్తులు,రెండు పందెం కోడి పుంజులు, 4,600/- రూపాయలు నగదు,ఒక ఆటో, 6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని వారి పై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడమైనది తెలియజేసేరు. అదేవిధంగా డక్కిలి మండల పరిధిలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించినట్లయితే డక్కిలి పోలీస్ సిబ్బందికి తెలియపరచాలని,అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసేరు.



## శ్రీకాళహస్తి వైసిపి కార్యాలయంలో కాటంరెడ్డి పవిత్ర రెడ్డి బియ్యపు జన్మదిన వేడుకలు



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిటౌన్

శ్రీకాళహస్తి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె కాటంరెడ్డి శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసిపోయింది. పండుగ వాతావరణం నెలకొన్న ఈ వేడుకల్లో నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళా ప్రతినిధులు భారీ ఎత్తున తరలివచ్చారు. కార్యకర్తల కోలాహలం మధ్య శ్రీపవిత్ర రెడ్డి కేక్ కట్ చేసి తన పుట్టినరోజు జరుపుకున్నారు.వైఎస్సార్సీపీ నాయకులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు శ్రీపవిత్ర రెడ్డి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. బియ్యపు మధుసూదన్ రెడ్డి నాయకత్వంపై ఉన్న అభిమానాన్ని చాటుతూ, కార్యకర్తలు జై బియ్యపు మధుసూదన్ రెడ్డి నినాదాలతో కార్యాలయాన్ని హోరెత్తించారు. అనంతరం పవిత్ర రెడ్డి తనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## శిల్పారామంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి : తిరుచానూరు

తిరుపతిలోని శిల్పారామంలో జనవరి 1, 2026 న నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కోటి ఈవెంట్స్ ఐకాన్స్ ఆధ్వర్యంలో, డ్యాన్స్ షో సీజన్-2 నిర్వహించిన నూతన సంవత్సర




వేడుకలు ఘనంగా, విజయవంతంగా ముగిశాయి.నిఈ వేడుకల్లో జబర్దస్త్ కమెడియన్ రాజమౌళి ప్రదర్శించిన హాస్య స్కిట్లు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించాయి. అదేవిధంగా జూనియర్ బాలకృష్ణ, జూనియర్ కృష్ణల ప్రదర్శనలు విశేష ఆకర్షణగా నిలిచాయి.నిలైవ్ మ్యూజిక్ కాన్సెప్ట్‌తో పాటు ప్రత్యేక క్లాసికల్ నృత్యాలు, మ్యాజిక్ షో, కె.వి ఈవెంట్స్ వారి ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. హరిత మేడం ప్రత్యేక ప్రదర్శనతో పాటు కోటి ఈవెంట్స్ టీమ్ అందించిన కార్యక్రమాలు నూతన సంవత్సర వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చాయి.నిపెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రేక్షకులు కార్యక్రమాలను ఆస్వాదిస్తూ కొత్త సంవత్సరానికి హర్షాతిరేకాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం శిల్పారామం సాంస్కృతిక వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చిందని నిర్వాహకులు తెలిపారు.నిఈ కార్యక్రమంలో శిల్పారామం ఏవో బి. సుధాకర్, కల్చరల్ ఏవో కె. ఖాదర్ వల్లి పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

## నూతన సంవత్సర సందర్భంగా ఎమ్మెల్యే నానికి శుభాకాంక్షలు వెల్లువ



ప్రజాభూమి ప్రత్యేకప్రతినిధి – తిరుపతి

చంద్రగిరి శాసనసభ్యులు ఎమ్మెల్యే పులివర్తి నాని ఆయన సుధా రెడ్డికి తిరుపతి రఘునాథ రిసార్ట్స్ తెలుగుదేశం పార్టీ కార్యలయం నందు ఎమ్మెల్యే నానికి, సుధా రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నిఈ కార్యక్రమం నందు చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి పులిచెర్ల మహేష్, మండల తెలుగు యువత జనరల్ సెక్రెటరీ బొమ్మల జగదీష్. తలకోన నీటి సాధన అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాసులు. సీనియర్ నాయకులు . బీవీ రెడ్డి .మడితాటి మని. మండల ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పులిచెర్ల విశ్వనాథం, డప్పు కళాకారుల సంఘం మండల కార్యదర్శి కాటూరు రెడ్డప్ప, బీసీ సంఘం నాయకులు రమణ, టిడిపి కార్యకర్తలు పులిచెర్ల ప్రకాష్, సురేంద్ర, కొప్పు శేఖర్, పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## భగవద్గీత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న ఇస్కాన్ పాదయాత్ర



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలంలోని పల్లమాల లో వెలసిన శ్రీ రామ మందిరం ఆధ్వర్యంలోని ఇస్కాన్ సంస్థ భగవద్గీతతో పాటు రామాయణం, మహాభారతం వంటి మహాగ్రంథాలను ప్రజలకు అందజేస్తూ, ఏసీ భక్తివేదాంత స్వామి ప్రభుపాదుల ప్రతిమతో పాటు దానపాత్ర కలిగిన ఎడ్ల బండితో నిర్వహిస్తున్న పాదయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది ఈ కార్యక్రమంలో భాగంగా వల్లమాల సర్పంచ్ జొన్నల వెంకట రమణమ్మ గోపాల్ రెడ్డి దంపతులు పాల్గొన్నారునిఈ పాదయాత్ర 1954వ సంవత్సరంలో శ్రీకారం



చుట్టగా, ఇప్పటికే ఆరు పర్యాయాలు విజయవంతంగా ముగించుకుని ప్రస్తుతం ఏడవ పర్యాయం కొనసాగుతోంది. ఏడవ పాదయాత్ర ద్వారకా నుంచి ప్రారంభమై కేదార్నాథ్, బద్రీనాథ్, బృందావనం, అయోధ్య, బనకపూర్, మాయాపూర్, పూరి జగన్నాథ్, శ్రీకూర్మక్షేత్రం, సింహాచలం, మంగళగిరి, తిరుపతి, అహోబిలం, రామేశ్వరం మీదుగా కన్యాకుమారి వరకు కొనసాగనుంది.నిపాదయాత్ర సందర్భంగా ఇస్కాన్ భక్తులు భగవద్గీత బోధనలను ప్రజలకు వివరిస్తూ, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ యాత్ర ద్వారా యువతతో పాటు సామాన్య ప్రజల్లో ధార్మిక విలువలు పెంపొందించడమే లక్ష్యంగా ఇస్కాన్ నిర్వాహకులు తెలిపారు.

## ట్రినిటి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆడవరం సందీప్ నూతన సంవత్సరం వేళ సేవ కార్యక్రమం

- దొరవారిసత్రం మండలం కృష్ణాపురంలో ఉన్న మాహేర్ అనాధ ఆశ్రమంలో 90 మంది అనాధలకు అన్నదానం
- సేవ కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో డాక్టర్ సందీప్
- నియోజకవర్గంలో ప్రముఖ ఆర్థోపెడిక్స్‌గా వైద్య సేవలు
- వైద్య సేవతో పాటు ప్రజాసేవలో ఎప్పుడు ముందుంటున్న డాక్టర్ సందీప్






ప్రజాభూమిప్రతినిధి – దొరవారిసత్రం

నాయుడుపేట పట్టణంలో ప్రముఖ ఆర్థోపెటిక్ డాక్టర్‌గా ట్రినిటీ హాస్పిటల్ ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ సందీప్ సేవా కార్యక్రమంలో ఎల్లప్పుడూ ముందుంటున్నారు. అందులో భాగంగా నూతన సంవత్సర వేడుకల దొరవారిసత్రం మండలం కృష్ణాపురంలో ఉన్న మాహేర్ అనాధ ఆశ్రమంలో తన కుటుంబంతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా 90 మంది అనాధలకు అన్నదానం కార్యక్రమం ఆయన స్వయంగా వడ్డించారు.దానితోపాటు అనాధాశ్రమంలో ఉన్న 8 మంది తల్లిదండ్రుల లేని పిల్లలలో ఒక పాపకు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మానవసేవే మాధవ సేవ అంటూ ఎక్కడ అనాధలు ఉన్న తనవంతుగాఎంతోసహాయం చేసే మనస్తత్వం కలిగిన వ్యక్తి డాక్టర్ ఆడవరం సందీప్, పిల్లల చదువులు, ఆరోగ్య విషయంలోగానీ, ఎక్కడ రాజీ పడకుండా తన వంతు సహాయం చేస్తూ గొప్ప మానవత్వం చాటుతున్న వ్యక్తి డాక్టర్ సందీప్. పిల్లలలో పుట్టుక నుంచి వచ్చే ఆరోగ్య సమస్యలను తను బాధ్యతగా తీసుకొని వాళ్లకు మెరుగైన వైద్యం అందించడంలో తన వంతు పాత్ర ఎంతో ఉందని చెప్పుకోవచ్చు. నాయుడుపేట సూళ్లూరుపేట చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి మానవత్వం చాటుకున్న వ్యక్తి డాక్టర్ ఆడవరం సందీప్ ప్రజలు కొనియాడారు.

## కోలా ఆనంద్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కోలా యూత్



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిటౌన్

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కి నిఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిదంగా నూతన సంవత్సరంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీకాళహస్తి వాయులింగేశ్వర స్వామి వారి ఆశీస్సులు వారిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము అని కోలా యూత్ తెలిపారు.

## పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమము



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 73 వ వారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమమును పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, నాదెండ్ల రాజేష్, హరి,గంధం శ్రీను, డాక్టర్ నక్క ప్రసాద్, ఆరిఫ్, మహర్షి రెడ్డి, యాసీన్ భాష, మహేష్, హరి,మనీ , ప్రదీప్ కుమార్, లక్ష్మణ్, రమేష్ బాబు, దినేష్ ,కల్లిపూడి వెంకటేష్, రమేష్ బాబు ,ముని చంద్ర, చందు, రాజా, సాయి ,గోపి, జానీ, గణేష్, సాయి, గిరి, అనిల్, వీర మహిళలు, పేట శారద, నారాయణ గాయత్రి, పవిత్ర, శరణ్య, నిర్మల,బత్తెమ్మ, దుర్గ, శకుంతలమ్మ, పద్మ ,తదితరులు పాల్గొన్నారు.

## పచ్చలమ్మ ఆలయాన్ని దర్శించుకున్న సత్యవేడు టీడీపీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి కుటుంబం



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రి

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని పచ్చలమ్మ కాలనీలో కొలువుదిరిన శ్రీ పచ్చలమ్మ అమ్మవారిని ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నిసత్యవేడు తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు గురువారం భక్తిశ్రద్ధలతో దర్శించు



కున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు శంకర్ రెడ్డి కుటుంబాన్ని పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం శంకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.నిఈ కార్యక్రమంలో బి.ఎన్. కండ్రిగ మండలానికి చెందిన కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని శంకర్ రెడ్డి కుటుంబాన్ని గజమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు.

## కొత్త సంవత్సరం రామచంద్ర రెడ్డికి అభినందనల వెల్లువ



ప్రజా భూమి ప్రతినిధి : తిరుచానూరు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తిరుచానూరు సర్పంచ్ రామచంద్ర రెడ్డి కి, వైఎస్ఆర్సిపి, ఎంపీటీసీ యాగానంద రెడ్డి , పార్టీ అభిమానులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న రామచంద్ర రెడ్డిని నాయకత్వంలో తిరుచానూరు మరింత అభివృద్ధి సాధిస్తుందనే



విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలతో పాటు సంక్షేమ పథకాలను ప్రజల వరకు చేరవేయడంలో వారి సేవలు ప్రశంసనీయం అని తెలిపారు. నూతన సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్ సి వి న్యూ ఇయర్ సంబరాలు



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్ సీ వి నాయుడు స్వగృహంలో నాయకులు కార్యకర్తలు మధ్య నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పార్టీల కు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు తరలివచ్చి ఎస్ సి వి నాయుడుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ శ్రీకాళహస్తి శాఖ నాయకులు నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను ఎస్ సి వి నాయుడు చే ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఎస్ సి వి నీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ శ్రీకాళహస్తి శాఖ నాయకులు ఎస్సీవీ నాయుడు కలిసి ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఎస్సివి నీ సత్కరించారు. మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు నారాయణ యాదవ్, కొణతనేరి సర్పంచ్ బాలాజీ నాయుడు తదితర నాయకుల ఆధ్వర్యంలో ఎస్సీవీ నాయుడు, ఎస్ సీ వి దిలీప్ ను భారీ గజమాలతో ఘనంగా సత్కరించి ఆంగ్ల సంవత్సర కేకులు కట్ చేయించారు. పలువురు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు, శ్రీకాళహస్తి సత్యవేడు నియోజకవర్గం పలువురు పార్టీలకు అతీతంగా తరలివచ్చి ఎస్సీ వీ నాయుడు పుష్పమాలాలు , శాలువ ల తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఎస్ సి వి నాయుడు నాయకులు కార్యకర్తలకు ఆశీర్వాదాలు తెలిపి నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందకర జీవనం గడపాలని ఆకాంక్షించారు.

# నేటి నుంచి ఫిబ్రవరి 28 లోగా లైఫ్ సర్టిఫికెట్ల సమర్పణ తప్పనిసరి

- రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు డిటివో ఎన్. సత్యనారాయణ విజ్ఞప్తి
- సబ్ ట్రెజరీ కార్యాలయంలో లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు తరలి వచ్చిన ప్రభుత్వ పెన్షన్ దారులు



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ఖజానా మరియు లెక్కల సంచాలకులు, మంగళగిరి వారి ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నత పదవుల నుంచి వివిధ స్థాయిలలో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, కుటుంబ పెన్షన్ పొందుతున్న వారు తప్పనిసరిగా 2026 జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 వరకు లైఫ్ సర్టిఫికెట్ (జీవన్ ప్రమాణ్) సమర్పించాల్సి ఉంటుందని తూర్పు గోదావరి జిల్లా ఖజానా అధికారి ఎన్. సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం స్థానిక జిల్లా ఖజానా కార్యాలయంలో లైఫ్ సర్టిఫికెట్ ధృవీకరణ ప్రక్రియను ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీటీవో సత్యనారాయణ మాట్లాడుతూ, నిర్దేశిత గడువులో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించని పక్షంలో పెన్షన్ చెల్లింపుల్లో అంతరాయం కలిగే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు మరియు కుటుంబ పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్‌ను జీవన్ ప్రామాణ్ అప్లికేషన్, జీవన్ ప్రామాణ్ ఫేస్ అప్లికేషన్ ద్వారా ఆన్‌లైన్‌లో గానీ, లేదా సంబంధిత ఉప ఖజానా కార్యాలయంలో ప్రత్యక్షంగా హాజరై గానీ సమర్పించవచ్చని తెలిపారు. ఇప్పటికే లైఫ్ సర్టిఫికెట్ సమర్పించిన వారు కూడా జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 లోపు మరోసారి తప్పని సరిగా సమర్పించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎవరికైన బయోమెట్రిక్ సమస్యలు, ఆరోగ్య కారణాలు లేదా మంచానికి పరిమితమైన పరిస్థితుల్లో ఉన్న పెన్షనర్లు తమ వివరాలను ముందుగా సంబంధిత ఉప ఖజానా కార్యాలయానికి తెలియజేస్తే, ఖజానా సిబ్బంది స్వయంగా వారి నివాసానికి వెళ్లి లైఫ్ సర్టిఫికెట్ ధృవీకరణ చేపడతామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులు మరియు కుటుంబ పెన్షన్ దారులు హాజరుకావడం ఆనందకరమని డిటివో సత్యనారాయణ తెలిపారు. ధృవీకరణకు వచ్చిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవ మర్యాదలు అందించాలని సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేసినట్లు, అందుకు అనుసరించి ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పెన్షనర్లు మరియు కుటుంబ పెన్షన్ పొందుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నిరీత గడువులో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించి పెన్షన్ చెల్లింపుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని డిటివో ఎన్. సత్యనారాయణ కోరారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చలవాది వెంకటరత్నం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఆర్యవైశ్య సమాజ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై ఒకరినొకరు ఆప్యాయంగా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అల్పాహార విందులో పాల్గొని, కేక్ కట్ చేసి నూతన సంవత్సరాన్ని ఘనంగా స్వాగతించారు.

## ట్రెజరీ సమస్యలు వెంటనే పరిష్కారం: అధికారులు హామీ



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

నూజివీడు సబ్‌ట్రెజరీ కార్యాలయంలోని అధికారులను ఆగిరిపల్లి మండల విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచాలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రెజరీ అధికారులు మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ ఉద్యోగులకు ట్రెజరీ పరంగా ఏవైనా సమస్యలు ఉన్నచో తమ కార్యాలయాన్ని సంప్రదించగానే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ, ఆగిరిపల్లి మండల విశ్రాంత ఉద్యోగులందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు టీ. జనార్ధన్ రావు, సెక్రటరీ సిహెచ్. వివిఎస్ఎన్. రాజు, సంఘ ఉపాధ్యక్షులు ఐ.వి. రవికుమార్, సిహెచ్. శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి ప్రదాతకు సత్కారం




ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండల టీడీపీ సీనియర్ నాయకులు, ప్రస్తుత పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి అయిన నామన పరమేశ్వరరావు ను తాళ్లపూడి ప్రగతి ప్రదాత అనే బిరుదు తో సత్కరించారు. శ్రీరామ్ లైఫ్ ప్రతినిధి గుండుబోగుల పొచి బాబు కుటుంభం సభ్యులు సమక్షం లో జరిగిన న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా జరిగిన కార్యక్రమం లో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు, ద్విసభ్య కమిటీ నాయకులు కంటమని రామకృష, జొన్నలు గడ్డ సుబ్బరాయ చౌదరి, వైశ్య ప్రముఖులు సింహాద్రి జనార్ధన్ రావు లు సమక్షం లో పరమేశ్వరరావు సుగుణ దంపతులను ఘనంగా సత్కరించి ప్రగతి ప్రదాత అనే బిరుదు ప్రకటించారు. గ్రామం లోని ప్రముఖులను అభినందించి సత్కరించారు.

# ఖరీఫ్‌లో లక్ష్యానికి చేరువగా వరి సేకరణ

## జేసి వై మేఘా స్వరూప్



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

ఖరీఫ్ 2025-26 సీజన్‌లో తూర్పు గోదావరి జిల్లాలో వరి సేకరణ ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సీజన్‌కు గాను తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి అంచనా వేయగా, జనవరి 1, 2026 నాటికి 3,67,852.240 మెట్రిక్ టన్నుల వరిని పిపిసిల ద్వారా సేకరించామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 47,426 మంది రైతులు వరి విక్రయానికి ముందుకు వచ్చారని వివరించారు. సేకరించిన వరి ధాన్యం విలువ రూ. 871.44 కోట్లకు చేరిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. మొత్తం 70,476 ఎఫ్ టి ఓ లను రూపొందించగా, అందులో 67,315 ఎఫ్ టి ఓ ల ద్వారా రూ. 822.08 కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశామని చెప్పారు. ఇంకా రూ. 49.36 కోట్ల మేర చెల్లింపులు మిగిలి ఉండగా, 3,161 ఎఫ్ టి ఓ లు పెండింగ్‌లో ఉన్నాయని స్పష్టం చేశారు. మిగిలిన చెల్లింపులు కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. మండలాల వారీగా పరిశీలిస్తే నిడదవోలు మండలంలో అత్యధికంగా 40,930.120 మెట్రిక్ టన్నుల వరి సేకరణ పూర్తయ్యిందని తెలిపారు. గోకవరం, బిక్కవోలు, ఉండ్రాజవరం, కొవ్వూరు, కోరుకొండ, తాళ్లపూడి, సీతానగరం, గోపాలపురం వంటి మండలాల్లో కూడా గణనీయమైన స్థాయిలో సేకరణ జరిగిందన్నారు. రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 1,570.160 మెట్రిక్ టన్నుల వరి సేకరించినట్లు వివరించారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేకరణ, చెల్లింపుల ప్రక్రియను పారదర్శకంగా అమలు చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తెలిపారు. మిగిలిన వరి సేకరణతో పాటు పెండింగ్ చెల్లింపులు కూడా త్వరలో పూర్తి చెయ్యడం జరుగుతుందనీ ఆయన స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం, పర్యవేక్షణ చెయ్యడం జరిగిందనీ తెలిపారు.

### జనసేన పార్టీ కార్యాలయంలో

# కోలాహలంగా చంద్రశేఖర్‌కు శుభాకాంక్షలు వెల్లువ

## పోటెత్తిన అధికారులు, కూటమి శ్రేణులు




ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

2026 నూతన సంవత్సరం పురస్కరించుకుని రామచంద్రపురం పట్టణంలో జనసేన పార్టీ కార్యాలయంలో ఆపార్టీ ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు జనం పోటెత్తారు దీంతో ఆ ప్రాంగణం కోలాహలంగా మారింది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ నలుమూల నుండి జనసేన పార్టీ శ్రేణులు, అభిమానులు కూటమి పార్టీకి చెందిన పలువురు ప్రముఖులు కలిసేందుకు భారీ సంఖ్యలో అధికారులు, కూటమి పార్టీ నాయకులు, తరలివచ్చారు. ఉదయం నుంచే పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులు సందడి మొదలు కావడం జనం పోటెత్తడంతో ఆ ప్రాంగణం జనసంద్రంగా మారింది. ఇక్కడకు వచ్చిన వారఅందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ చంద్రశేఖర్ శుభాకాంక్షలు స్వీకరించారు. ఆయన ఆప్యాయత ఆప్యాయత పట్ల శ్రేణులు , అభిమానులు ఆదికారులు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే వివిధ శాఖల అధికారులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, పెదబాబు,జనసేన కాజులూరు మండల యూత్ అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహా నాయుడు,జగన్నాథగిరి సొసైటీ అధ్యక్షులు కొండమూరి సత్యనారాయణ, సంపత్, వెల్ల సురేష్ ,ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు,ఆయా గ్రామాల సర్పంచులు, డిసీలు, నేటి సంఘాల అధ్యక్షులు సొసైటీల చైర్ పర్సన్స్, పర్సన్స్ స్వఛరేద సంస్థల ప్రతినిధులు భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రేషన్ కార్డు పై అదనంగా కేవలం 20 రూపాయలకే కేజీ గోధుమపిండి..

## రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులందరికీ ప్రతినెల బియ్యం, నిర్దేశించిన జిల్లాలలో రాగులు, జొన్నలు ఉచితముగా చెక్కర సబ్సిడీ ధరలపై రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయబడుచున్నది. వీటికి అదనముగా మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన ఆహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జనవరి 1 తేది నుండి అన్ని జిల్లాల ముఖ్య కేంద్రాలతో పాటు మన కాకినాడ పట్టణంలో ఉన్నరేషన్ కార్డుదారులకు చెక్కి గోధుమ పిండిని ఒకకార్డుకు కిలో చొప్పున,(రూ.20) లకు పంపిణీ చేయడం జరుగుతుంది. రాష్ట్ర పౌర సరఫరా సంస్థ చైర్మన్ తోట సుదీర్ కాకినాడ చౌక దుకాణాల నుండి కార్డుదారులకు చెక్కి గోధుమ పిండిని లాంఛనంగా ప్రారంబించడం జరిగినది. చైర్మన్ తోట సుదీర్ మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో చెక్కి గోధుమపిండి ధర కిలోకు రూ.45 నుండి రూ.80 వరకు ఉండగా, రేషన్ దుకాణాల ద్వారా కేవలం రూ.20 మాత్రమే అందించటం జరుగుతోందని , అంటే బహిరంగ మార్కెట్ ధరతో పోలిస్తే తక్కువ రేటుకే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావటం జరిగిందని, కార్డుదారులందరూ సద్వినియోగ పరచు కోవలేనని తెలిపారు. ఈ చెక్కి గోధుమ పిండి నందు కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, ఆహార తంతు, బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు ఇనుము, మెగ్నీషియం, జింక్ వంటి ఖనిజాలతో సమ ృద్ధిగా ఉండి శరీరానికి దీరకాల శక్తిని అందిస్తుంది, జీరక్రియను మెరుగుపరు స్తుంది, రక్తహీనతను నివారించడంలో సహాయ పడుతుంది మరియు గుండె ఆరోగ్యం, డయాబెటిస్ నియంత్రణ, ఎముకల బలాన్ని కాపాడటానికి ఉపకరిస్తుంది. పూర్తి గోధుమ పిండితో తయారైన ఆహారం ఆరోగ్యకరమైనది మరియు అన్ని వయసుల వారికి అనుకూలమైనపోషకాహారంగా ఉపయోగపడుతుంది. ఈ ప్రారంభ సమావేశంలో , కాకినాడ జిల్లా పౌర సఫార అధికారి, ఆర్ ఎస్ ఎస్ సత్యనారాయణ రాజు, పౌర సరఫరా ఉప తహసిల్దార్ , శ్రినివాస్, జనసేన పార్టి నాయకులు స్వామి , సత్య , రెడ్నం రాజ ఇతరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను కూటమి నాయకులు, కార్యక ర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భారీ కేక్ కోసి ఒకరికి ఒకరు స్వీట్స్ పంచు కుని శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం తమ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రివర్యులు కొలు సు పార్థసారధి నినాదాలు చేసుకుంటూ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కిరాణా వ్యాపారులు తప్పనిసరిగా ఫుడ్ లైసెన్సులు తీసుకోవాలి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి కిరాణా వ్యాపారి ఫుడ్ లైసెన్సులు తప్పనిసరిగా పొందాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారులకు సురక్షితమైన సరుకుల విక్రయాలు నిర్వహించాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించబోమని తెలిపారు. ఈ సందర్భంగా ఆగిరిపల్లి మండలంలోని కిరాణా వ్యాపారులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరు జిల్లా కేంద్రంలోని అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ కార్యాలయంలో అధికారి కే. వెంకటరత్నం, ఫుడ్ ఇన్స్పెక్టర్ రామరాజును గురువారం కిరాణా వర్తక సంఘ ప్రతినిధులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కల్లూరు ముక్తేశ్వరరావు, సెక్రటరీ ఆలమూరి శోభన్ బాబు, కోశాధికారి యండూరు రమేష్, సభ్యులు జూలూరు కోటేశ్వరరావు, చలువాది శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.


# ఏపీ ఎన్జీవో సంఘం ఉపాధ్యాక్షుడిగా ముచ్చర్ల



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ఏపీ ఎన్జీవో సంఘం ఉపాధ్యాక్షుడిగా శ్రీ క్షీరా రామలింగేశ్వరా స్వామి కార్యనిర్వాహనాది కారి ముచ్చర్ల శ్రీనివాస రావు ఎన్నికయ్యారు. ఏపీ ఎన్జీవో సంఘం,పాలకొల్లు తాలూకా అనగా పాలకొల్లు మండలం పోడూరు మండలం మరియు ఆచంట మండలాలలో పనిచేయుచున్న ప్రభుత్వ ఉద్యోగులు సంఘమునకు జరిగిన ఎలక్షన్, ముచ్చర్ల శ్రీనివాసరావు ఈవో ఉపాధ్యక్షుడిగా నియమించి ఉన్నందు శ్రీ స్వామి వారి ఆలయ సిబ్బంది మరియు అర్చకులు వారు శ్రేయోభిలాషులు అభినందనలు తెలియపరిచి ఉన్నారు.

# టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.

మండలంలోని బూసరాజపల్లి లో గల పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకలలో భాగంగా గురువారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు మధ్య కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రానున్న కాలంలో ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ అభివ ృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరావు, బుట్టాయగూడెం మండల పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, కొయ్యలగూడెం మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి రామారావు, సుంకవల్లి సాయి, ములిశెట్టి నాగు, తల్లూరి సురేష్, జారం చాందిని, ఆకుల అరుణ, పెండ్యాల రమాదేవి, చింతల వెంకటరమణ ముమ్మడివరపు చింతయ్య, రమేష్ గార్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయాల్లో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి సాయి దర్గా నగర్ విరూపా టౌన్‌షిప్‌లోని శ్రీ సాయి ధ్యాన మందిరం, సింగన్నగూడెం ఎక్స్‌రోడ్డు సమీపంలోని శ్రీ సర్వకార్యసిద్ధి శిరిడి సాయిబాబా మందిరాల్లో నూతన సంవత్సరం వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం బాబా వారికి ఫలరసామ ృత అభిషేకం, స్నపనం, విశేషాలంకరణ, అష్టోత్తర శత నామావళి పూజలు నిర్వహించి మధ్యాహ్నం హారతి, తీర్థప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ి "శిరిడి సాయిబాబాను శరణు చేరిన భక్తుల సర్వకార్యాలు సాఫల్యవంతం అవుతాయి" అని ఆశీస్సులు అందించారు. ఈ వేడుకల సందర్భంగా శ్రీ సాయి ధ్యాన మందిరంలో దాసరి శేషగిరి దంపతులు సుమారు వెయ్యిమందికి అన్నప్రసాద వితరణ నిర్వహించగా, శ్రీ సర్వకార్యసిద్ధి శిరిడి సాయిబాబా మందిరంలో వీరమాచనేని ఉమామహేశ్వరరావు-నాగమణి దంపతులు సుమారు మూడు వేలకు పైగా భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరైనట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# ప్రజాభూమి

జనరల్

శుక్రవారం, జనవరి 02, 2026




## షిరిడి సాయినాథునికి విశేష పూజలు

కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో భక్తులు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపం లో అతి పురాతనమైన మొట్టమొదటగా కొలువైన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో నూతన సంవత్సర జనవరి ఒకటో తేదీ గురువారం పురస్క రించుకొని ఆలయంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. వాటిలో భాగంగా వేకువజా మున నుండి ఆలయ ప్రధాన అర్చకులు మురళి ఆధ్వర్యంలో స్వామివారికి కాకడ హారతి, పంచామృత అభిషేకం, సుప్రభా మార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాలు అనంతరం షిరిడి సాయినాథుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ముందుగా ప్రతి ఒక్కరికి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సరంలో శిరిడి సాయినాథుని అనుగ్రహంతో ప్రతి ఇంటిలో సకల శుభాలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు వర్ధిల్లాలని షిరిడి సాయినాథుని వేడుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారా లతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అంతేకాకుండా ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎవరైనా దాతలు ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించేవారు ఆలయం వద్ద సంప్రదించాలని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు సేవా సభ్యు లు తదితరులు పాల్గొన్నారు.

## జయమ్మ పార్కులో అంబరాన్నంటిన న్యూ ఇయర్ సంబరాలు

కేక్ కట్ చేసిన వైకాపా రాష్ట్ర నూర్ బాషా సంఘ అధ్యక్షుడు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని వైయస్ జయమ్మ పార్కులో గురువారం నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి ఈ సందర్భంగా వైకాపా నాయకులు ఏర్పాటుచే సిన కేకును వైకాపారాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఓ.రసూల్ , పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డికట్ చేసి కార్యకర్తలకు నాయకు లకు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ జగనన్న రావాలన్నారు. జగనన్న వస్తేనే ప్రజలకు కులాలు చూడకుండా, మతాలు చూడకుండా, పార్టీలు చూడకుండా, అన్ని పథకాలు అందుతాయి అన్నా రు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ యజమాని వీరారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ రెడ్డి, సంపత్ , సోపాల వీర, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి



ప్రజా భూమి వీర అన్నమయ్య జిల్లా

నదుం మండలం ఎర్రతివారిపల్లె లో వెలసిన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయం లో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్న మిథున్ రెడ్డి నీ కలిసి శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేసి, దుస్సాలువాళ్ళతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, దప్పిపల్లి వైఎస్ఆర్పిపి యువ నాయకులు సిద్ధారెడ్డి, ఎంటీటీసీ జగన్ మోహన్ రెడ్డి, జాకీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, వైఎస్ఆర్పిపి అన్నమయ్య జిల్లా పబ్లిసిటీ వింగ్ కార్యదర్శి మల్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, వైఎస్ఆర్పిపి నాయకులు లక్ష్మిరెడ్డి, నాగేంద్రబాబు, సభపతి నాయుడు, నాగ శేషారెడ్డి, నరసింహులు, శవరయ్య, చీమలపెంట విజయ్ కుమార్, శివ నారాయణ, మహేష్, ప్రవీణ్, ముజాహిద్, బాలాజీ లు ఎంపీ మిథున్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## ఇన్ఛార్జ్ ఎంపీడీవో గా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు

ప్రజాభూమి, లేపాక్షి :



మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా గ్రామ సచివాలయ వార్డ్ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పంచా యతీ డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, పాలనాధికారి కుల్లాయప్ప, మండల పరిషత్ సిబ్బంది ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మండల పరిధిలోని రాజకీయ పార్టీల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు , అధికారుల సహకారంతో లేపాక్షి మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని పేర్కొన్నారు. అందరి సహకారంతో తన పరిధిలో మండలంలో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కార్యాలయానికి సమస్యలపై వచ్చే అర్జీదారులు నేరుగా తనను కలవాలని సూచించారు.

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కు వెల్లువెత్తిన నూతన సంవత్సర శుభాకాంక్షలు



ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

సిల్క్ బోర్డు, ఓ బి సి కమిటీ, స్కిల్ డెవలప్మెంట్ & టెక్స్టైల్స్ మెంబర్ అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణకి పెద్ద ఎత్తున నూతన సంవత్సర శుభాకాంక్షలు వెలువెత్తాయి. గురువారం ఉదయం నుంచి సాయంత్రం దాకా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కార్యాలయం, స్వగృహంలో ప్రజాప్రతినిధులు, పలువురు జిల్లా, మండల అధికారులు, కూటమి నాయకులు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున ఎంపీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఎంపీ కూడా తనను కలిసిన వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అన్నింటా శుభాలు జరుగుతాయని ఆశిస్తున్నామన్నారు. ప్రజలకు, కూటమి కార్య క ర్తలకు, నాయకులకు, ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఆయుష్షు, ఆరోగ్యాలు, ప్రజలకు మరిన్ని పనులు చేయడానికి భగవంతుడు అవకాశం ఇవ్వాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, రాష్ట్రపతికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేశారు. ఎంపీని కలిసిన వారిలో



ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, కూటమి నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కేంద్ర రాష్ట్ర ఉద్యోగుల సంఘం నాయకులు, మంజునాథ, బంధువుకు రాజా, రవికుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, సత్య రామ్, తదితరులు పాల్గొన్నారు.

## కిండర్ గార్టెన్ డే పిల్లల ప్రతిభకు వేదిక

-పాంచజన్య శ్రీనివాసులు

-ఆంగ్ల నూతన సంవత్సరానికి చిట్టి హృదయాల స్వాగతం





ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆంగ్ల నూతన సంవత్సరానికి పాంచజన్య పాఠశాలలో చిట్టి పొట్టి హృదయాలు హర్షాతిరేకాలతో స్వాగతం పలికాయి. కిండర్ గార్టెన్ డే సందర్భంగా గురువారం సాయంత్రం నిర్వహించిన వేడుకలు విద్య, సంస్కృతి, సృజనాత్మకతల సమ్మేళనంగా నిలిచాయి. చిన్నారుల చిరునవ్వులు, తల్లిదండ్రుల గర్వం, పుర ప్రజల కరతాళ ధ్వనులతో పాఠశాల ప్రాంగణం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యక్రమాలను పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు, కరస్పాండెంట్, నందకుమార్ లు జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి నూతన సంవత్సర అహ్వాన వేడుకలను ప్రారంభించారు. చిన్నారుల ఆటపాటలు, నృత్యాలు ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూ, ఎల్.కే. జి, యూకేజి, మొదటి తరగతి విద్యార్థులు సాధారణంగా తమ పనులను తామే చేసుకోవడం కూడా తెలియని వయస్సులో ఉంటారని, అలాంటి వయసులోనే పిల్లలు చదువులో ముందంజలో ఉండటమే కాకుండా, ఆటపాటల్లోనూ ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, కళలు, పోటీ పరీక్షల్లో పాల్గొన్నప్పుడే సమగ్ర వ్యక్తిత్వంతో ఎదుగుతారని తెలిపారు.

పిల్లలు చూపబోయే ప్రతిభ మిమ్మల్ని ఆశ్చర్యానికి గురి చేస్తుందని పేర్కొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన ఆటలు, పాటలు, నృత్యాలు, సృజనాత్మక కార్యక్రమాలు తల్లిదండ్రులను అనందంతో నింపాయి. చదువు మాత్రమే కాదు జీవితానికి అవసరమైన ఆత్మవి శ్వాసం, చురుకుదనం, సృజనాత్మకతను చిన్ననాటి నుంచే అలవర్చడమే పాంచజన్య పాఠశాల లక్ష్యమని కార్యక్రమం స్పష్టం చేసిందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమాల్లో పాఠశా ల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్లు స్మిత, నందిత, ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి భాస్కర్, సూపరింటెండెంట్ విజ యేంద్ర, సహాయ ప్రధానోపాధ్యాయులు శశికళ, సతీష్ కుమార్, అబ్దుల్ రజాక్, ఉపాధ్యాయులు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నీటి వృధాను తక్షణమే అరికట్టాలి:సిపిఐ డిమాండ్


ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండలం కిరికెర పంచాయితీ పరిధిలోని మిట్టమీదపల్లి సమీపంలో హంద్రీ– నీవా జలాలు తీవ్రంగా వృథా అవుతున్నాయని సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. కిరికెర చెరువు నుంచి సూగూరు చెరువుకు నీరు చేరేందుకు అవసరమైన కాలువ లేకపోవడం వల్ల, ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుచేసి తీసుకువచ్చిన హంద్రీ–నీవా నీరు వృథాగా ప్రవహిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో గురువారం సిపిఐ నాయకులు మిట్టమీదపల్లి గ్రామాన్ని సందర్శించి నీరు వృథా జరుగుతున్న ప్రదేశాన్ని పరిశీలించారు. వెంటనే స్పందించి కాలువ నిర్మాణం చేపట్టి నీటిని సంరక్షించాలని ప్రభుత్వ ఇరిగేషన్ అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, సిపిఐ కార్యవర్గ సభ్యులు డి. బాబు, లింగప్ప, గౌస్, వెంకటరాముడు, నరసింహులు, అర్జున్, అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.


## గుండెపోటుతో లేపాక్షి కోఆప్షన్ సభ్యులు మృతి

బషీర్ మృతి పార్టీకి తీరని లోటు.. పలువురు వైకాపా నేతలు సంతాపం



ప్రజాభూమి, లేపాక్షి:

లేపాక్షి మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు బషీర్ గురువారం గుండెపోటుతో ఆయన స్వగృహంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత వేణు రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ నిసార్ అహ్మద్, మండల ఉపాధ్యక్షులు ఆంజన రెడ్డి, వైకాపా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, రమేష్ రెడ్డి, తదితరులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ స్వామి, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, కంచి సముద్రం ఎంపీటీసీ ఆదినారాయణ, జెకె ప్రభాకర్, మానేపల్లి శంకరప్ప తదితరులు కూడా కో ఆప్షన్ సభ్యులు బషీర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి బషీర్ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. బషీర్ మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.



## ఆనందోత్సవాల నడుమ నూతన సంవత్సర వేడుకలు

-సందర్శకులతో కిటకిటలాడిన నేతల ఇళ్లు





ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ, పరిసర ప్రాంతాల్లో నూతన సంవత్సర వేడుకలు అనందోత్సవాల నడుమ జరిగాయి. అర్ధరాత్రి 12 గంటలకు కాగానే యువకులు కేరింతలు కొడుతూ రోడ్లపైకి వచ్చి ఒకరికొకరు పరస్పరం శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. అదే విధంగా పలువురు కేకులు కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కాగా గురువారం ఉదయం నుండి నేతలు, ఉన్నతాధికారుల కార్యాలయాలు సందర్శకులతో కిటకిటలాడాయి. తమ నేతలు, అధికారులకు బొకేలు, పూలమాలలు, పండ్లు, స్వీట్లు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్యలను పలువురు న్యాయవాదులు, న్యాయస్థానాల సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాలకృష్ణ పిఏ బాలాజి, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్





చేసి నూతన సంవత్స ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైకాపా పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నేత వేణు రెడ్డి అధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలు నాయకులు నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. దీనికి తోడు మాజీ అగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అయన్ను సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నవీన్ నిశ్చల్ నాయకులకు, కార్యకర్తలకు తిరుపతి ప్రసాదంతో పాటు గోడ గడియారాలు అందించారు. మున్సిపల్ కార్యలయంలో కమిషనర్ మల్లికార్జునను, తహసీల్దార్ కార్యలయంలో తహసీల్దార్ వెంకటేష్ కు అధికారులు, కార్యాలయం సిబ్బంది, కాంట్రాక్టర్లు, పట్టణ ప్రముఖులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదిలా ఉండగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని క్రైస్తవులు చ ర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఉదయం నుండి చర్చి నిర్వాహకులు చర్చిలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. చర్చిలో కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అదే విధంగా పట్టణంలోని పలు దేవాలయాల్లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూల విరాట్లను వివిధ రకాల పుష్పాలు, అభరణాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ప్రశాంత జీవనం సాగించాలని నేతలు ఆకాంక్షించారు.

## జాతీయ సమైక్యత శిబిరంలో సత్తా చాటిన ఫరీదా

-విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీఏ ప్రథ మ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎం.ఫరీదా వారం రోజుల పాటు జరిగిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని విజయవంతంగా తిరిగి రావడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. ప్రగతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో ప్రిన్సిపాల్ చాంబర్ విజయవంతంగా తిరిగి వచ్చిన ఫరీదాను అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఎస్కే యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో ఫరీదా ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా చురుకుగా పాల్గొనడంతో ఆమెను జాతీయ స మైక్యత శిబిరానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మల్కాజ్ గిరిలో వారం రోజుల పాటు నిర్వ<హించిన ఈ శిబిరంలో దేశంలోని అనేక రాష్ట్రాల నుంచి విద్యార్థులు పాల్గొనగా, అందులో ఫరీదా పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రదర్శించడం ప్రశంసనీయమన్నారు. అనంతరం జాతీయ సమైక్యత శిబిరంలో అందజేసిన సర్టిఫికెట్ ను అమెకు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, అధ్యాపకులు భోజప్ప, వై.ఆర్. రమేష్, డా. రవినాయక్, అనూష, నసీమా భాను, ఎన్ఎస్ఎస్ అధికారి రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బి. నరసింహులు తదితరులు విద్యార్థులు పాల్గొని ఫరీదాను అభినందించారు.

## అయ్యప్ప దేవాలయంలో వేణురెడ్డి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని పాండురంగ నగర్ లో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం వైకా పా నేత వేణు రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వైయస్ఆర్సీపీ లీగల్ సెల్ అధ్యక్షులు, న్యాయవాది వెంకటరెడ్డి అయ్యప్ప స్వామి ఇరుముడిలో కూడా పాల్గొన్నారు. కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకు లు వేణురెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు వేణురెడ్డి ని ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, రామ్మూర్తి, రాష్ట్ర బూత్ విభాగం సహాయ కార్యదర్శి వరుణ్ రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మోహన్, హిందూపురం రూరల్ మండల కో-కన్వీనర్ కొల్లప్ప, నాయకులు మనోజ్, నాయనపల్లి మూర్తితో పాట పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు

ప్రజాభూమి, ధర్మవరం





ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో గురువారం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి ధర్మవరం నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు, బీజేపీ పార్టీ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వచ్చిన వారు హరీష్ బాబు ని పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎన్డీఏ కూటమి నాయకులు పుస్తకాలు, పెన్నులు, పూల మొక్కలు ఇచ్చి మంత్రి కార్యాలయం ఇంచార్జ్ హరీష్ బాబు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయం అంతా పండుగ వాతావరణాన్ని తలపిస్తూ ఉత్సాహంగా మారింది. నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ, నూతన ఆంగ్ల సంవత్సరాన్ని ఆశావహంగా స్వాగతించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.... నూతన ఆంగ్ల సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు, కొత్త అవకాశాలను తీసుకురావాలి. ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలతో, పార్టీ శ్రేణుల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింత కట్టుబాటుతో పని చేస్తాం. ప్రజలకు మరింత చేరువగా ఉండే విధంగా సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తాం అని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలందరికీ, బీజేపీ పార్టీ నాయకులకు, ఎన్డీఏ కూటమి నాయకులకు, కార్యకర్తలందరికీ నూతన సంవత్సర ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677